విలేఖరులు కావలెను
నర్సీపట్నం, కొయ్యూరు,
కేడీపేట, గొలుగొండ,
చింతపల్లి, రావికమతం,
మాకవరపాలెం, తాళ్లపాలెం.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై మమ్మల్ని
సంప్రదించండి
6303988189

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 254 విశాఖపట్నం, 28 జూలై 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## స్థాయిలో సంఘం ఎన్నికల్లో వైసీపీ క్లీన్ స్వీప్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జూలై 27:- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘాల ఎన్నికలలో వైయస్సార్ పార్టీ అభ్యర్థులు అందరూ గెలుపొందారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్థాయి సంఘం ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రివర్యులు కుర సాల కన్నబాబు, ముత్తం శెట్టి శ్రీనివాస రావు, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఉత్తర నియోజకవర్గం సమ న్వయకర్త కేకే రాజు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల తో కలిసి వివరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బుధవారం జరిగిన స్థాయి సంఘు ఎన్నికలలో వైయస్సార్ పార్టీ ఘన విజయం సాధించిందని తెలిపారు. సాయి సంఘంలో వైయస్సార్ పార్టీ 10 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, బలం లేకపోయినా

(మిగతా 2లో)

## పద్మ అవార్డులు-2023 నామినేషన్లకు సెప్టెంబర్ 15 వరకు గడువు

**విజయవాడ, (పీఐబీ):** గణతంత్ర దినోత్సవం-2023 సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డుల కోసం ఆన్‌లైన్ నామినేషన్లు/ సిఫారసు దరఖాస్తులు మే 1, 2022 న ప్రారంభింపబడ్డాయి. పద్మ అవార్డుల నామినేషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 15, 2022. జాతీయ స్థాయిలో అందించే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/ సిఫారసు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో https://padmaawards.gov.in పోర్టల్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.

పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులు మన దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి. 1954 లో స్థాపించబడిన ఈ అవార్డులు ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించబడతాయి. ఈ అవార్డు 'వర్క్ ఆఫ్ డిస్టింక్షన్' ను గుర్తించటానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. వివిధ కళలు, సాహిత్యం మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ప్రజాసంబంధాలు, సేవ, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమ, మొదలైన రంగాలలోను.. విభాగాలలో విశిష్టమైన, అసాధారణమైన విజయాలు/ సేవలకు గాను ఈ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. జాతి, వృత్తి, స్థానం లేదా లింగ భేదం లేకుండా వ్యక్తులందరూ ఈ అవార్డులకు అర్హులు. వైద్యులు, శాస్త్రవేత్తలు తప్ప పీఎస్‌యూలో పనిచేసే వారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అర్హులు కారు. పద్మ అవార్డులను "పీపుల్స్ పద్మ" గా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందువల్ల దేశ పౌరులందరూ స్వీయ నామినేషన్‌లతో సహా నామినేషన్లు / సిఫార్సులు చేయాలని అభ్యర్థించడమైంది.

నామినేషన్‌లు/

(మిగతా 2లో)

## రక్తదానం చేయడం ద్వారా మరొక ప్రాణం కాపాడవచ్చు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా మరొక ప్రాణం కాపాడవచ్చుని జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలక్టర్ కార్యాలయ ఆవరణలో మొబైల్ బ్లడ్ కలక్షన్ వ్యాన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ హాబీగా అలవర్చుకోవాలన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ న్యూఢిల్లీ వారిచే 54 లక్షలు విలువగల మొబైల్ బ్లడ్ కలక్షన్ వ్యాన్ విశాఖ జిల్లాకు కేటాయించడం ఆనందకర విషయమన్నారు. ఇందులో అత్యాధునిక బ్లడ్ డోనర్ కౌచ్ లు ఉన్నాయని, అదే విదంగా బిపి ఎక్యూప్ మెంట్ రిఫ్రిజిరేటర్ ఇతర సదుపాయాలున్నాయని, ఈ మొబైల్ బ్లడ్ కలక్షన్ వ్యాన్ ద్వారా బ్లడ్ కలక్షన్ మరింత సులభతరమౌతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ హుసేన్ సాహెబ్, విశాఖ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ వై.శివనాగేంద్ర రెడ్డి, సెక్రటరీ పి.రవికుమార్, పి.ఆర్.ఓ., ఎస్.కె.ఎల్.రావు, డా.లక్ష్మి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ప్రైవేటు స్కూళ్లలో పేదలకు 25 శాతం సీట్లు



ఏపీలోని ఓవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్ని బలోపేతం చేస్తూ విద్యాసంస్కరణలు చేపడుతున్న వైసీపీ సర్కార్.. మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ విద్యార్థుల్ని ప్రోత్సహించేందుకు సిద్ధమైంది. ఇందుకోసం విద్యాహక్కు చట్టాన్ని అమలుచేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం ఇకపై పేద విద్యార్థుల కోసం ప్రైవేటు విద్యాసంస్థలు 25 శాతం సీట్లను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది.

ఏపీలోని విద్యాహక్కు చట్టం అమల్లో భాగంగా ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం సీట్లను పేదలకు రిజర్వ్ చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం హైకోర్టుకు గతంలో ఇచ్చిన అఫిడవిట్లో హామీ ఇచ్చింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి దీన్ని అమలు చేస్తామని కూడా పేర్కొంది. ఈ నేపథ్యంలో విద్యాహక్కు చట్టం అమలు కోసం ఏపీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో పేద విద్యార్థులకు ప్రైవేటు స్కూళ్ల 25 శాతం సీట్లను కేటాయించేలా చర్యలు తీసుకోనుంది.

ఈ మేరకు తాజా మార్పులతో గెజిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు

(మిగతా 2లో)

## ప్రియుడితో పరారైన సాయి ప్రియ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో తప్పి పోయిన వివాహిత సాయి ప్రియ మిస్సింగ్ కేసులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. 36 గంటలుగా ఆమె కోసం గాలింపు చేపడుతోన్న అధికారులకు దిమ్మతిరిగే వాస్తవాలు తెలిశాయి. సముద్రంలో గల్లంతైందని అందరూ భావిస్తుండగా సాయి ప్రియ నెల్లూరులో ప్రత్యక్షమైంది. సాయి ప్రియ నెల్లూరులో ఉన్నట్లు ఆమె బంధువులు గుర్తించారు. ప్రేమిడికుడితో కలిసి పారిపోయినట్లు గుర్తించారు. శ్రీనివాస్‌తో వివాహానికి కంటే ముందు.. సాయి ప్రియ నెల్లూరుకి చెందిన రవి అనే వ్యక్తితో ప్రేమలో ఉందని సమాచారం. వివాహానికి ముందు రెండు సార్లు రవితో కలిసి సాయి ప్రియ వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కుటుంబ సభ్యుల ఒత్తిడి మేరకు శ్రీనివాస్‌ను 2020 జూలై 25న పెళ్లి చేసుకుంది.

శ్రీనివాస్ హైదరాబాద్‌లోని ఓ ఫార్మా కంపెనీలో పనిచేస్తుండడంతో ఈ జంట హైదరాబాద్‌లో కాపురం పెట్టింది. అయితే పెళ్లి తర్వాత కూడా సాయి పల్లవి రవితో ప్రేమ వ్యవహారాన్ని కొనసాగించింది. నాలుగు నెలల క్రితం కంప్యూటర్ కోర్సు చేయాలంటూ సాయి ప్రియ హైదరాబాద్ నుంచి విశాఖ వచ్చింది. ఇదే సమయంలో సెకండ్ మ్యారేజ్ డే అని శ్రీనివాస్ ఈ నెల 25న హైదరాబాద్ నుంచి విశాఖ వచ్చాడు. అదే రోజు సాయంత్రం 5.30 కి భర్త తో కలిసి బీచ్‌కి వెళ్లిన సాయి ప్రియ, అంతకు ముందే ఆ సమాచారాన్ని ప్రియుడు రవికి చేరవేసింది. శ్రీనివాస్ ఏమరపాటుగా ఉన్న సమయంలో రవితో కలిసి సాయి ప్రియ అక్కడి నుంచి పారిపోయింది. ఇది

(మిగతా 2లో)

## సమాజ శ్రేయస్సులో ధార్మిక పీఠాల పాత్ర

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజ్ శ్రేయాస్ భాద్యత కూడా దైవ చింతనతో ధార్మిక కార్యక్రమాలు చేపట్టే ఆధ్యాత్మిక ధార్మిక పీఠాలపై ఉందని త్రిదండి దేవనాథ జీయర్ స్వామి తెలియచేసారు. విశాఖ నగరంలోని బీచ్ రోడ్ లో గల వారిజ ఆశ్రమంలో చాతుర్మాస్య దీక్ష నిర్వహిస్తున్న స్వామి సమాజ శ్రేయస్సులో ధార్మిక పీఠాల పాత్ర పై బుధవారం ఆయన భక్తులకు సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉభయవేదాంత పీఠాన్ని స్థాపించిన త్రిదండి పెద్ద జీయర్ స్వామి వారు సమాజ్ శ్రేయస్సులో భాద్యత గా పూర్వాశ్రమంలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, తమ సొంత భూమిలో దళితులకు ఇళ్ళు కట్టించి , ఒక కోలనీ ఏర్పాటు చేశారన్నారు. వారి బాటలోనే నడుస్తున్న చిన్న జీయర్ స్వామి వారు ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు ప్రతి సమయంలోనూ తమ ట్రస్ట్ ద్వారా అవసరమైన సేవా కార్యక్రమాలను అందిస్తున్నారన్నారు. హుదూద్ తుఫాన్ వచ్చిన సమయంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలోనూ, కోనసీమ తుఫాన్ లోను, గుజరాత్ లోని కచ్ లో భారీ భూకంపం వచ్చినప్పుడు ఏకంగా 108 ఇళ్ళు కట్టించి, కోలనీ ఏ ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ప్రాంతాల్లో వరద ముంపు కు గురైన బాధితులకు ఆహార పదార్థాలను 5000 ల మందికి పైగా అందిస్తున్నారన్నారు.

ఏ మత, ఆగమ సంప్రదాయమైనా పరమాత్మా ఒక్కరే అని విశ్వసిస్తారని, పరమాత్మా వేరు - జీవుడు వేరు కాదని సమాజం లోని జీవులకు సేవ అందిస్తే. . పరమాత్మకు చేరుతుందన్నారు.

విశిష్టాద్వైత రామానుజ సంప్రదాయంలో లోకా సమస్తా సుఖినో భవంతు , సర్వే జానా సుఖినో భవంతు అని ప్రతి రోజూ తిరువారాధనలో పలుకుతామని, దాన్నే చిన్న జీయర్ స్వామి వారు ఆచరించి చూపిస్తున్నారన్నారు.

**సమాజ సేవలే ధ్యేయంగా వికాస తరంగిణి. :**

చిన్న జీయర్ స్వామి సంస్థల ద్వారా ఒకప్రక్క వేదవిద్య, వైదిక ప్రచారం చేస్తూనే. .మరో ప్రక్క సమాజంలోని వారికి అండగా నిలబడుతున్నారన్నారు. సంఘంలోని వారికీ మంచిని పంచాలి అనే సంకల్పంతో నాలుగు విభాగాలను జీయర్ స్వామి వారు నిర్వహిస్తున్నారన్నారు.

వాటిలో మొదటిది సంస్కార వికాస్, దీని ద్వారా పెద్దలకు మంచి విషయాలు బోధించేందుకు, ధార్మిక ప్రవచనాలు అందించడం జరుగుతోందన్నారు.

రెండవది ప్రజ్ఞ వికాస్, దీని ద్వారా చిన్న పిల్లలకు మంచి వైదిక విద్య, నీతి కథలు, శ్లోకాలు, గ్రంథాలూ బోధించడం జరుగుతోందన్నారు.

మూడవ విభాగం లో యువ వికాస్, దీని ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతోందన్నారు. సమాజానికి ఆయువుపట్టు యువతి యువకులే నని, వారికి ఉత్తమ జీవనాన్ని తెలియచేసేందుకు, సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు, సమాజం భాద్యత తెలియచేయడం జరుగుతోందన్నారు.

నాల్గవ విభాగం లో మహిళా ఆరోగ్య వికాస్, దీనిలో ప్రధానంగా మహిళ లు ఎదుర్కొనే ఆరోగ్య పరమైన సమస్యలను వైద్యుల ద్వారా పరిశీలన జరిపి, వారికి తగు నివారణ చర్యలను అందించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా మహిళల్లో క్యాన్సర్ తలెత్తుతోందని, గమనించే సరికే వ్యాధి ముదురు అవకాశం ఉందన్నారు. దీన్ని నివారించేందుకు గ్రామా స్థాయిల్లో మహిళా ఆరోగ్య వికాస్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఎవరికైనా క్యాన్సర్ వంటి వ్యాధి లక్షణాలు కనపడితే నివారణ మార్గాలు సూచించడం జరుగుతోందన్నారు. ఇప్పడి వరకూ ఉచిత వైద్య శిబిరాల ద్వారా సుమారు 15 లక్షల మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

**జిమ్స్ ఆసుపత్రి . . వైద్య అవగాహనా సదస్సులు**

చిన్న జీయర్ స్వామి వారి సారథ్యంలో జీయర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( జిమ్స్ ) ఆసుపత్రిని భాగ్యనగరం లో నిర్మించారని, ఆయుర్వేదం, హోమియోపతి విభాగాల్లో వైద్య సదుపాయాలు ఉచితంగానే అందిస్తున్నారన్నారు. యువతలో చైతన్యం కల్గించి

(మిగతా 2లో)

## ఫిలిప్పీన్స్ లో 7.1 తీవ్రతతో భూకంపం



ఫిలిప్పీన్స్ ఉత్తర ప్రాంతంలోని ల్యుజాన్ ద్వీపాన్ని భారీ భూకంపం కుదిపేసింది. రిక్టర్ స్కేల్ పై ఏకంగా 7.1 తీవ్రతతో ప్రకంపనలు నమోదైనట్టు ఆ దేశ అధికారులు ప్రకటించారు. ఫిలిప్పీన్స్ ఆగ్నేయ ప్రాంతంలోని డొలోరస్ పట్టణానికి 11 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. దాదాపు 30 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయని.. ఈ తీవ్రత కారణంగా ఫిలప్పీన్స్ రాజధాని మనీలా వరకు ప్రకంపనలు వచ్చాయని, ఇళ్లు ఊగిపోయాయని తెలిపారు.

**మారుమూల ప్రాంతం కావడంతో..**

అయితే ప్రధానంగా అధిక స్థాయి ప్రకంపనలు వచ్చిన ప్రాంతంలో భారీ నివాసాలు, జనాభా తక్కువ కావడంతో ప్రాణ నష్టం తక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఇక్కడి బెంగ్యూట్ ప్రావిన్స్ లో ఇద్దరు, అబ్ర ప్రావిన్స్ లో ఒకరు, మరోచోట ఇంకొకరు.. మొత్తంగా నలుగురు చనిపోయినట్టు, 60 మందికిపైగా గాయాలపాలైనట్టు సమాచారం అందిందని ప్రకటించారు. వేగంగా సహాయ కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. అబ్రా ప్రాంతంలోని ఓ ఆస్పత్రి పాక్షికంగా కూలిపోవడంతో అందులోని రోగులు, సిబ్బందిని వెంటనే తరలించామని తెలిపారు.

**వేగంగా చర్యలు చేపట్టాం.**

"భూకంపం కారణంగా భారీగా ఆస్తి నష్టం సంభవించినట్టు సమాచారం అందింది. ఈ విపత్తు కారణంగా ప్రభావితమైన వారిని ఆదుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాం.." అని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ ప్రకటించారు. కాగా.. భారీ భూకంపం అనంతరం మరిన్ని ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు సూచించారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

(మిగతా 2లో)



# పాడేరులో 15 వేల ఎకరాలలో కాఫీ సాగు




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** 2022-23 ఆర్థిక సంవత్సరంలో 15 వేల ఎకరాల్లో కాఫీ సాగును విస్తరించాలని ఐటిడిఏ ఎపి ఓ ( పిటిజి ) అన్నారు . కాఫీ విస్తురణకు కాఫీ అధికారలు కృషి చేయాలని సూచించారు . బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో కాఫీ క్షేత్ర స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 23-24 ఆర్థిక సంవత్సరంలో 16 వేల ఎకరాల్లో విస్తరిస్తామన్నారు . వచ్చే నెల మొదటి వారం గుంతలు తీసే పనులు పూర్తి చేసిలో ఖారునాటికి కాఫీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు . ఎకరాకు ఐదు వంతల కాఫీ మొక్కలను సరఫరా చేస్తామన్నారు . నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని ఆదిశగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు . కాఫీ సాగు విస్తరణకు కాఫీ బోర్డు అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు . ఆర్ ఓ ఎఫ్ భూముల్లో సిల్వర్ ఓక్ , కాఫీ మొక్కలు నాటాలని ప్రభుత్వం ఆదేశించారు . కాఫీ సహాయ సంచాలకులు ఎస్ . అశోక్ మాట్లాడుతూ కాఫీ తోటలు సాగు వలన గిరిజన రైతుల జీవన విధానంలో మార్పులు వస్తాయన్నారు . కాఫీ తోటలు గిరిజన రైతులకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని చెప్పారు . కాఫీ ప్రాజెక్టు 2023-24 సంవత్సరంలో ముగిస్తుందని కొత్త కాఫీ ప్రాజెక్టు కోసం ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ కృషి చేస్తున్నారన్నారు . పి ఓ . ఆదేశాల మేరకు హెచ్ ఎస్ టి సిలలో రకాల మిరియాల నర్సరీల పెంపకం చేపడుతున్నా మని చెప్పారు . పాలీ హౌస్లను నిర్మిస్తున్నామన్నారు . కాఫీ బోర్డు ఎస్ ఎల్ ఓ విష్ణు మాట్లాడుతూ మొక్కలు నాటడానికి అడుగున్నర లోతు , వెడల్పు గోతులు తీసి మొక్కలు నాటాలన్నారు . మొక్కకు ఏడడుగుల దూరం ఉండాలన్నారు . ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు . గిరిజన రైతులకు వెయ్యి కాఫీ కల్లాలు మంజూరు చేసామన్నారు . ఈ సమావేశంలో ఎ ఇ ఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు. అప్పనాయుడు , శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సొంత జిల్లాలోనే "టెట్"పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఉపాధ్యాయు అర్హత పరీక్ష(టెట్)పరీక్ష కోసం ధరఖాస్తు చేసిన అభ్యర్థులు ఏ జిల్లా వారైతే వారికి వారి జిల్లా లోనే పరీక్ష కేంద్రం కేటాయించాలని, ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం తరుపున పి రంజిత్, తాడంగి సాయిబాబు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ అధికారులకు ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కు గిరిజన సంక్షేమ సంఘం తరుపున కోరుతున్నం.గతంలో ధరఖాస్తు ఆన్లైన్ చేసుకునే సమయంలోనే పరీక్ష కేంద్రం ఎంచుకునే అవకాశం ఉండేదని ,ఈసారి ఆ అవకాశం లేకుండా ప్రత్యేకంగా మరోసారి పరీక్ష కేంద్రం ఎందుకునే అవకాశం ఇవ్వడం తో అనేక కారణాలు, ఇబ్బందులు, సాంకేతిక లోపం వల్ల గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో టెట్ అభ్యర్థులకు సొంత జిల్లా, పక్క జిల్లాలో పరీక్ష కేంద్రం ఎంచుకునే అవకాశం లేకుండా పోయింది. కేవలం అర్హత పరీక్ష కోసం పక్క రాష్టానికి వెళ్లాల్సిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం సరైంది కాదని, శాస్త్రీయ మైనది కూడా కాదని గిరిజన సంక్షేమ సంఘం తరుపున అభిప్రాయ పడుతున్నం.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రి స్పందించి సొంతం, లేదా పక్క జిల్లాలో పరీక్ష రాసే అవకాశం టెట్ అభ్యర్థులకు కల్పించాలని కోరుతున్నమ్మన్నారు.

పంచాంగం

**గురువారం 28-7-2022**
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం గ్రీష్మ రుతువు
**ఆషాఢ మాసం**

**తిథి : బ. అమావాస్య రా. 11.21**
**నక్షత్రం : పునర్వసు ఉ. 07.04 వ.**
**వర్జ్యం : ఉ. 03.57 ల 05.43**




**సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.**

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

**సెల్ : 9440537607**


# ఎల్లయ్య కాలువలో కూడికలు తీయించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలోని 80 వార్డు కర్రి వారి వీధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా వాణిజ్య అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు ఆధ్వ ర్యంలో 80వార్డు అధ్యక్షులు విశాఖ అర్బన్ ఉపాధ్యక్షులు బి ఎస్ ఎం కె జోగి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్న 80 వార్డు జనం కోసం కార్యక్రమంలో స్థానికులు పలు సమస్యలను లేవనెత్తారు. ఇక్కడ ప్రధాన సమస్యగా ఎల్లయ్య కాలవ లో పూడికలు తీయక పోవడం వల్ల పై నుండి నీరు కింద కి వెళ్లే పరిస్థితులు లేవని రైతులకు సంబంధించి వ్యవసాయ కాలువలకు జీవీఎంసీ కాలవలు కలపడం వలన మాటి మాటికి ఈ సమస్య ఎదురు అవుతుంది అని రైతులు జోగినాయుడు చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. పంట కాలువలకు సక్రమంగా నిరం అందించే విధంగా జీవీఎంసీ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దూలం ప్రసాద్ కర్రి సన్యాసి అప్పారావు కర్రి బలరాం కర్రి గంగధార్ కర్రి కళ్యాణ్ కాండ్రేగుల రాజు విల్లూరి రమణబాబు బుద్ధ శ్రీనివాసరావుపెంటకోట చందర్రావు విల్లూరి సత్తిబాబు పాల్గొన్నారు.

# తరగతులను విలీనం చేసే హక్కు ప్రభుత్వానికి లేదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాఠశాలల అభివృద్ధి కోసం పేరెంట్స్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం కమిటీ నిర్ణయాలను తీసుకోకుండా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల అంగీకారం తీసుకోకుండా ఇవి ఏమీ లేకుండా తరగతులను విలీనం చేసే హక్కు ప్రభుత్వానికి లేదని మాజీ శాసన మండల సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బుధవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నాగ జగదీష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తరగతులను విలీనం చేసితరువాత విద్యార్థులు లేరని పాఠశాల లను ప్రభుత్వం మూసివేయడం దుర్మార్గమైన చర్యని నాగ జగదీష్ అన్నారు. వసతులు లేకపో యినా వెళ్లడానికి విద్యార్థులకు కష్టంగా ఉంటే పాఠశాల విలీనం ఆపివేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి సెలవిచ్చారని దానికి భిన్నంగా అవగాహన లేని విద్యాశాఖ మంత్రి ఒంటెద్దు పోకడలతో అటు విద్యార్థులతో ఇటు తల్లిదండ్రు లతో ఆటలాడడం ఇది ముమ్మాటికి దుర్మార్గ మైన చర్య అని అన్నారు. ఒక వైపు నాడు నేడు తో లక్షల రూపాయలతో ఆధునికరించి ఆ పాఠశాలల ను నిర్వీరం చేసే పరిస్థితులు తీసుకు రావడం ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధా నం కోసం అప్పుల కోసం రాష్ట్రంలో విద్యావ్యవస్థను సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను గమనించి వీలిన ప్రక్రియను ఆపాలని సొంత పార్టీ ఎమ్మెల్యేలు 60 మంది విలీన ప్రక్రియ ఆపాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా రంటే సమస్య ఎంత జటిలింగా ఉందో అర్థమవు తుందని నాగ జగదీష్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో మాతృభాషలోనే విద్యా విధానం కొనసాగా లని కేంద్ర ప్రభుత్వం మేధావులు, సుప్రీంకోర్టు, విద్యావేత్తలు, కోరుకుంటే దానికి భిన్నంగా తూట్లు పొడిచి ఇంగ్లీష్ మీడియం ని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడంకాకుండా తెలుగు ఇంగ్లీష్ భాషలో చదువుకునే సౌలభ్యం కలిగించాలని అలా కాకపోతే విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడడమేనని నాగ జగదీశ్ మండిపడ్డారు.5260 పాఠశాలలను విలీనం చేయదలుచుకుంటే 300 మందికి మించి ఎవరు అభ్యంతరం చెప్పలేదని చెప్పలేదని విద్యాశాఖ మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని, జిల్లావ్యాప్తంగా పాఠశాల విలీనాన్ని రాజకీయాలకు అతీతంగా అన్నిచోట్ల వ్యతిరేకి స్తున్నారని ఈ విషయంపై ఇది గమనించకుండా ఉంటే ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా తేట తెల్లమవుతుందని నాగ జగదీష్ అన్నారు. ఇప్ప టికైనా విద్యార్థుల తల్లిదండ్రులు మనోభావాలను గౌరవించి పి ఎం సి హక్కులన కాపాడి విలీన ప్రక్రి యను ఆపాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. సమావేశంలో కోట్ని రామకృష్ణ కుప్పిలి జగన్, మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్ల ఎత్తివేతకై వెంకయ్యకు ఎంపీల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ:** దేశంలో నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలపై కొద్దిరోజు లుగా ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్ ఉభయ సభల్లో తీవ్రస్థాయిలో ఆందో ళనలను లేవదీస్తున్నారు. సభ ప్రారం భానికి ముందు వాయిదా తీర్మానాలు, సస్పెన్షన్ ఆఫ్ బిజినెస్ నోటీసులను జారీ చేస్తున్నారు. వాటిని చర్చిం చాలంటూ పట్టుబట్టుతున్నారు. సభలో పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతున్నారు. ప్లకార్డులను ప్రదర్శిస్తోన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన ప్పటి నుంచీ ఉభయసభల్లో ఇదే పరిస్థితి కొనసాగుతూ వస్తోంది.

పెరిగిన ధరలు.. నిత్యావసర సర కులు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగు దలపై చర్చించాలనేది వారి డిమాండ్. బియ్యం, గోధుమలు, పాలు, పెరుగు, మజ్జిగ.. వంటి ఆహార వస్తువులను కేంద్ర ప్రభుత్వం ఈ నెలలోనే జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చిన విషయం తెలి సిందే. ఫలితంగా వాటి రేట్లు పెరిగాయి. బ్యాంకింగ్ సేవలు మరింత ప్రియం అయ్యాయి. ఆసుపత్రుల సేవలపై పెనుభారం మోపింది కేంద్ర ప్రభుత్వం. హెూటల్ గదుల పరిస్థితీ ఇంతే. ఆసు పత్రులు, హెూటల్ గదుల విని యోగాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చింది.

జీఎస్టీ ఎఫెక్ట్.. ఇప్పటివరకు జీఎస్టీ పరిధిలోకి లేని పలు రకాల నిత్యావసర సరుకులపై తాజాగా విపరీతమైన భారం పడింది. 5,000 రూపాయలకు పైగా అద్దెను వసూలు చేస్తోన్న ఆసుపత్రుల గదులను కూడా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చింది. వాటిపై అయిదు శాతం మేర జీఎస్టీని విధించింది. 1,000 రూపాయలకు పైగా అద్దెను వసూలు చేసే హెూటల్ గదులపై ఏకంగా 12 శాతం మేర జీఎస్టీని అమలు చేసింది. ఇప్పటివరకు వీటిల్లో ఏ ఒక్కదాని మీద కూడా జీఎస్టీ వసూలు అయ్యేది కాదు.

బ్యాంకు చెక్కులపైనా జీఎస్టీ వడ్డింపు.. అలాగే- బ్యాంకుల్లో నుంచి కొత్తగా చెక్కులను తీసుకోవడం కూడా ఇవ్వాల్టి నుంచి పెనుభారంగా పరిణమించింది. ఖాతాదారులకు బ్యాంకులు జారీ చేసే చెక్కులపై 18 శాతం మేర జీఎస్టీని ముక్కు పిండి మరీ వసూలు చేయనుంది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటివరకు ఇది జీఎస్టీ పరిధిలో లేదు. సోలార్ వాటర్ హీటర్స్ పై ఇదివరకే వసూలు చేస్తోన్న జీఎస్టీ శ్లాబ్ ను సవరించింది. అయిదు శాతంగా ఉన్న దీని శ్లాబ్ ను 12 శాతానికి పెంచింది.

చర్చకు డిమాండ్.. ఆయా అంశాలన్నింటితో పాటు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ విచారణపైనా సమగ్రంగా చర్చించాలని ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఉభయసభల్లోనూ పట్టుబట్టు తున్నారు. సభను స్తంభింపజేస్తున్నారు. ఫలితంగా సభా కార్యకలాపాలు ముందుకు సాగట్లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడు ఏకంగా 19 మంది ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో ముగ్గురు టీఆర్ఎస్ సభ్యులు కూడా ఉన్నారు.

వెంకయ్యతో భేటీ.. దీనిపై రాజ్యసభలో 10 ప్రతిపక్ష పార్టీల ఫ్లోర్ లీడర్లు ఈ మధ్యాహ్నం వెంకయ్య నాయుడిని ఆయన ఛాంబర్‌లో కలుసు కున్నారు. తమ పార్టీ చెందిన సభ్యులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సభ్యులు చేస్తోన్న డిమాండ్‌లో అర్థం ఉందని, వారిని సస్పెండ్ చేయడం సరికాదని అన్నారు. వారు తెలియజేసిన విధానం సరైనది కాకపోయినప్పటికీ.. డిమాండ్ అర్థవంతమైనదేనని పేర్కొన్నారు.

వచ్చేవారం చర్చకు.. దీనిపై వెంకయ్య నాయుడు సానుకూలంగా స్పందించి నట్లు తెలుస్తోంది. ధరల పెరుగుదల, నిత్యావసర సరకులను జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావడంపై చర్చించడానికి వచ్చేవారం అవకాశం ఇస్తానని ఆయన హామీ ఇచ్చారని సమాచారం. ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ సరైనదే అయినప్పటికీ- దాని కోసం ఆందోళన చేయాల్సిన అవసరం లేదని, దాన్ని తెలియజేసిన విధానం సరైనది కాదని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## స్థాయిలో సంఘం ఎన్నికల్లో వైసీపీ క్లీన్ స్వీప్

తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు నిలబెట్టి చిత్తుగా ఓడిపోయిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కార్పొరేటర్లు వైయస్సార్ పార్టీ కి ఓటు వేసినట్లు ఓటింగ్ సరళిని బట్టి తెలుస్తుందని తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులలో అప్పారి శ్రీవిద్యకు 67, కోరుకొండ వెంకటరత్న స్వాతి 67, మసిపోగు మేరీ జోన్స్ 67, సారిపల్లి గోవిందరాజుల వెంకట అప్పారావు 67, పిండి వెంకట సురేష్ 66, లోడగల అప్పారావు 66, ఇల్లపు వరలక్ష్మి 65, గుండపు వెంకట సాయి అనూష 65, జాజుల ప్రసన్న లక్ష్మి 65, బర్కత్ అలీ 64 ఓట్లు లభించాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టుమూరి సతీష్, ఫ్లోర్ లెటర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ప్రియుడితో పరారైన సాయి ప్రియ

తెలియని శ్రీనివాస్ తన భార్య తప్పిపోయిందని తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఏకంగా హెలికాప్టర్లతో గాలింపు చర్యలు చేపట్టారు.

గాలింపు కోసం రూ. కోటి ఖర్చు..

ఇదిలా ఉంటే సాయి ప్రియ గాలింపు కోసం అధికారులు సుమారు రూ. కోటి ఖర్చు చేసింది. ఈ విషయమై విశాఖ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ.. వివాహిత ఆచూకీ కోసం ప్రభుత్వ శాఖలన్నీ తీవ్రంగా శ్రమించాయని తెలిపారు. ప్రస్తుతం సాయి ప్రియ నెల్లూరులో ఉన్నట్లు సమాచారం వచ్చిందని, ఆమెను నెల్లూరు నుంచి విశాఖకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.

## సమాజ శ్రేయస్సులో ధార్మిక పీఠాల పాత్ర

వికాస తరంగిణి శాఖల ద్వారా వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించడం, నేత్రదానం, అవయవదానం పై అవగాహనా సదస్సులు నిర్వహించడం, వేలాది మందితో ఇప్పడికే నేత్రదానం, అవయవదానం పై అంగీకరింపచేయడం జరిగిందన్నారు.

**దేశ భక్తి - భాద్యత.** .. భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ, గణతంత్ర దినోత్సవ సమయాల్లో స్వామివారి ప్రతి సంస్థలోనూ తప్పని సరిగా భారత జాతీయ త్రివర్ణ పతాకం ఎగురవేసి, వందేమాతరం, జనగణమన గీతాలను ఆలపించి, వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు.

భారత సైనికులకు సంఘీభావంగా ప్రతి సందర్భంలోనూ వారికి మేలు జరగాలని, ఆయుష్షు లభించాలని, అన్ని వేళలా విజయం లభించాలి అనే సంకల్పంతో స్వామిని ప్రార్థించడం జరుగుతుందన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో సైనికుల విజయాన్ని కోరుతూ మంగళ తరంగిణి ( లక్ష మందితో దీపారాధన), అమర వీరుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 50 వేల ఆర్థిక ప్రోత్సాహం అందించడం జరిగిందన్నారు.

**కరోనా సమయంలో:.** .కొరోనా మహమ్మారి అతలాకుతలం చేసిన సమయంలో సంపూర్ణ నిబంధనలు పాటించి, అన్ని సంస్థలనూ తాత్కాలికంగా ప్రవేశాలను నిలిపివేశారన్నారు. సమాజ శ్రేయస్సు కోసం సుందరకాండ పారాయణ, విరాట్ హనుమాన్ చాలీసా పారాయణ, నిర్వహించడంతో పాటు, ఆయా ఆశ్రమాల ప్రాంతాల్లోని పేదలకు, నిరాశ్రయులకు ఆహారాన్ని ఉదయం, రాత్రి వేళల్లో నిరంతరంగా అందించడం జరిగిందన్నారు.

నేటికీ స్వామి వారి ట్రస్టు ల పరిధిలో నిర్వహించే ప్రతి సంస్థలోనూ నిత్యం పేదలకు అన్న ప్రసాదం వితరణ జరుగుతూనే ఉంటుందన్నారు.

1999 లో కార్గిల్ యుద్ధ సమయంలో సైనికుల విజయం కోసం మంగళ తరంగిణి, వీరుల కుటుంబాల కోసం అమర సేవతరంగిణి కార్యక్రమాలను చిన్న జీయర్ స్వామి వారు నిర్వహించారన్నారు.

**మంగళ తరంగిణి** :. యుద్ధ సమయంలో సైనికులకు మనో బలం అందించేలా భాగ్య నగరం లోని జింఖానా మైదానంలో మంగళ తరంగిణి నిర్వహించామన్నారు. సుమారు లక్షమంది భక్తులతో సైనికులకు మనోధైర్యం లభించాలి అని శ్రీ విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణ, అనంతరం దీపోత్సవం నిర్వహించామన్నారు. ఈ సందర్భం గా సైనికులకు శిబిరాల్లో చికిత్స పొందుతున్న సైనికులకు రక్త నిల్వలు అవసరం పడితే అందించేందుకు రక్తదాన శిబిరాలు నిర్వహించి, రక్త యూనిట్లు అందించాలని పిలుపు నిచ్చారన్నారు. స్వామిజి పిలుపు కు స్పందించిన యువత పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరాలు నిర్వహించారన్నారు.

**అమర సేవా తరంగిణి** :. సైనికులు చేసిన పోరాట స్ఫూర్తి శక్తి ఫలితంగా 1999 జులై 26 లో భారత సైనికులు కార్గిల్ విజయోత్సవ వేడుకలు జరుపుకున్నాం అన్నారు. అయితే ఈ క్రమంలో ఎందరో సైనిక వీరులు ఈ యుద్ధంలో వీరోచితంగా పోరాడి అమరులవ్వడం చాల బాధాకరం అన్నారు. అయితే అమర వీరులు అందరికి నివాళి అందించడమే కాక, వీరి కుటుంబాలకు తమ వంతు సహకారం అందించాలి అని అమర సేవా తరంగిణి కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు చొప్పున చిన్న జీయర్ స్వామి వారి ట్రస్ట్ తరపున అందించారన్నారు.

**దీక్షలోనూ సమాజ భాద్యత.** . . ప్రస్తుతం తాము విశాఖ నగర పరిధిలో చాతుర్మాస్య దీక్ష నిర్వహిస్తున్నప్పడికి వివిధ దేవాలయాలు, విద్య సంస్థలు పర్యటిస్తున్నామని, ప్రతి చోట. . ముందుగా దేశ భక్తి, సమాజం పట్ల భాద్యత మరింతగా ఏర్పడే విధంగా ధార్మికుల్లో చైతన్యం కల్గించడం జరుగుతోందన్నారు.

తమ సంస్థల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకూ సేవలు అందించడం జరుగుతుందని, ఎవరి ధర్మం వాళ్ళు ఆచరించాలి అనేదే రామానుజ సంప్రదాయమని, అదే చిన్న జీయర్ స్వామి తెలియచేస్తున్నారన్నారు. వారి ఆదేశాల మేరకే సంస్థల్లోని ప్రతి వ్యక్తి నిస్వార్థంగా సేవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు.

## ఫిలిప్పీన్స్ లో 7.1 తీవ్రతతో భూకంపం

"భూకంపం కారణంగా మా ఇల్లు ఊగిపోయింది. కూలిపోతుందేమో అన్నంతగా భయమేసింది. దాదాపు 30 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగానే ఆస్తి నష్టం జరిగింది. మళ్లీ ప్రకంపనలు (ఆఫ్టర్ షాక్స్) వస్తుండటంతో అంతా ఇళ్ల వదిలి ఆరుబయటే గడుపుతున్నాం.." అని ఇలోకోస్ సుర్ ప్రావిన్స్ కు చెందిన ప్రజాప్రతినిధి ఎరిక్ సింగ్సన్ తెలిపారు.

## పద్మ అవార్డులు-2023 నామినేషన్లకు సెప్టెంబర్ 15 వరకు గడువు

సిఫారసులు పైన పేర్కొన్న పోర్టల్ పై లభ్యం అయ్యే నిర్దిష్ట ఫార్మాట్‌లలో పేర్కొనబడ్డ అన్ని సంబంధిత వివరాలను కలిగి ఉండాలి, సిఫారసు చేయబడిన ఆమె/అతని సంబంధిత రంగం/వృత్తిలో వారి వారి విశిష్టమైన , అసాధారణ ప్రతిభ/ విజయాలు/సర్వీస్ లకు సంబంధించిన వివరాలను స్పష్టంగా కథన రూపంలో గరిష్టంగా 800 పదాలలో తెలియజేయాలి.

అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు / విభాగాలు, రాష్ట్రాలు / యుటి ప్రభుత్వాలు.. భారత రత్న మరియు పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలు, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్, ప్రతిభా వంతులైన వ్యక్తులను గుర్తించడానికి సమిష్టి ప్రయత్నాలు చేయవచ్చని హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అభ్యర్థించింది. సమాజంలోని బలహీన వర్గాలు, ఎస్సీలు మరియు ఎస్టీలు, దివ్యంగ్ వ్యక్తులు సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్న వారిని ఇందుకు సిఫారసు చేయవచ్చు.

పద్మ అవార్డులకు సంబంధించిన మరిన్ని వివరాలు హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (www.mha.gov.in), వెబ్ సైట్ లో 'అవార్డులు, పతకాలు' శీర్షిక కింద, పద్మ అవార్డుల పోర్టల్‌లో (https://padmaawards.gov.in) లభిస్తాయి. ఈ అవార్డులకు సంబంధించిన నియమ నిబంధనలు https://padmaawards.gov.in/AboutAwards.aspx లింక్ తో వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి.

## ఏపీ ప్రైవేటు స్కూళ్లలో పేదలకు 25 శాతం సీట్లు

చట్టంలో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో పేద వర్గానికి చెందిన విద్యార్థులకు సీట్లను కేటాయించాలని హైకోర్టు ఇప్పటికే ఏపీ ప్రభుత్వానికి సూచించింది. అయితే ప్రస్తుతం విద్యా సంవత్సరం మధ్యలో ఉన్న కారణంగా ఇప్పటికిప్పుడు నిబంధనలను అమల్లోకి తీసుకురాలేమని, వచ్చే ఏడాది విద్యా సంవత్సరం నుంచి సీట్ల కేటాయింపు అమల్లోకి వస్తుందని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దీంతో కార్పొరేట్ విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు కూడా అవకాశం లభించబోతోంది.

మరోవైపు విద్యార్థుల్ని బడులకు రప్పించేందుకు అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాల్ని అమలుచేస్తున్న ప్రభుత్వం ఇప్పటికే వాటిని ప్రభుత్వ స్కూళ్లతో పాటు ప్రైవేటులోనూ అమలు చేస్తోంది. వీటిని ప్రైవేటు స్కూళ్లలో తీసేస్తారంటూ ప్రచారం జరిగినా వాటిని ఇప్పటికీ కొనసాగిస్తోంది. ఇప్పుడు పేద విద్యార్థులకు ప్రైవేటు స్కూళ్లలో సీట్లను కూడా రిజర్వ్ చేయడం ద్వారా నాణ్యమైన విద్య అందే అవకాశం లభిస్తుంది.

విశాఖ సమాచారమ్

గురువారం 28-7-2022

## దైవ భక్తి!

అమ్మను అమ్మ అని పిలిచేందుకు అర్హత అవసరం లేదు.

అమ్మ వడిలో తలపెట్టుకుని పడుకోవడానికి యోగ్యతతో పనిలేదు.

అలాగే భగవంతుని నామ మాధుర్యంలో అంతర్దానం చెందడానికి నియమనిష్టలు అవసరం లేదు, అర్హతయోగ్యతలతో పనిలేదు. కావలసిందల్లా ప్రేమతో, నిబద్ధతతో భగవంతుని సాన్నిధ్యమును హృదయంతో ఆలింగనపరుచుకోవడమే. "భక్తి సంఘపరమైనది కాదు భక్తి హృదయపూర్వకమైనది".

భక్తి విషయంలో స్వేచ్ఛలేకపోవడానికి, అసహనం కలగడానికి కారణం దైవంను అన్యంగా చూడటం. భగవంతునియందు పూర్ణప్రేమ లేకపోవడం.

అయితే ప్రేమ అధ్యయనం వలన, ఆలోచనలన వలన, సాధనల వలన లభించేది కాదు.

"భక్తి సాధారణ ఇష్టంతో చిగురించి, అమీతమైనఆరాధనతో ముగుస్తుంది. తుదకు శుద్ధసత్వమై, సత్యమై పూర్ణమౌతుంది".

దైవమంటే హృదయమే.

హృదయపు ఆవరణను అంతరంగప్రేమతో తాదాత్మ్యత చెందిచడమనేది చాలా సున్నితమైన విషయం.

దీని విషయంలో స్వీయజ్ఞానమే తప్ప ఇతరం నుండి అందే సహకారం పూర్తి ఫలాన్ని ఇవ్వదు.

దైవంతో నేరుగా అనుసంధానమవ్వడం అత్యంత విలువైన సంపద.

ఈవిషయంలో గురువు కూడా నీకు అవగాహన కలిగించడంలో తగు సహాయం చేయగలడు తప్ప మరి ఏఇతరమైన సహాయం పనిచేయదు.

దైవంతో లేదా దైవనామంతో అనుసంధానమనేది మనందరి స్వేచ్ఛకు పరాకాష్టస్థితి.

ఎట్టి అభిప్రాయములకూ సంబంధం లేకుండా, స్వయం స్వేచ్ఛతో అంతరంగంలోనికి ఒదిగి ఉండటం, దేశకాలములను పరిగణలోనికి తీసుకురాకుండా నిరంతర తదేక దృష్టి కలిగి పారవశ్యంతో అంతరంగ మమేకత్వంలో వశమవ్వడమే నిజమైన స్వయం భక్తి.

అట్టి భక్తి శుద్ధమైన ప్రేమను అమరమైన ఆనందమునూ ప్రసాదించగలదు.

కనుక పరిధిలేని ప్రేమను స్వయంగా అధ్యయనం చేయండి. ఇతరం లేని పరస్పర్శతెలియని తనమును ఇతరంతో లేదా సలహా సూచనలతో పొందుదామని ఎన్నడూ ప్రయత్నించకు.

ఇప్పుడే ఇక్కడే అంతరంగ సౌందర్యంతో మమేకమవ్వు.

# కాలేజీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రముఖ పర్యాటక కేంద్రంగా లో తే 3.2.2019 లో ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆన్‌లైన్ ద్వారా స్థాపించారు. మహిళ డిగ్రీ కాలేజీ లో 11 మండలాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

ఆ కాలేజి లో పలుసమస్యలు ఉన్నాయని పత్రికల ద్వారా తెలుసుకొని,అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం బృందం వాస్తవాలు పరిశీలించుటకు కాలేజీకి వెళ్లింది. కాలేజీ లో అనేకమైన సమస్యలతో విద్యార్థులు బాధపడుతున్న 670 మంది .విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని కానీ ప్రిన్సిపల్, జూనియర్ అసిస్టెంట్ తప్ప మిగతా లెక్చరర్స్ ఎవరు లేరు. విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైంది. విద్యారులు మేము కలలుగన్న ఆశయాలు నెరవేరుట ప్రశ్నర్థకంగా మారిందని, రోధిస్తున్నారు. మేము అనారోగ్యంతో భాధపడితే హాస్పిటలకు తీసుకొని వెళుటకు ఏ.యన్.యమ్, రాత్రిపూట కాలకృత్యాలు బయటకి వెళ్ళుటకు లేడి వాచ్‌మెన్ లేరు హాస్టల్ వసతి సౌకర్యంగా లేదని,ఆవేదనకు గురయ్యారు. తదనంతరం ఏకలవ్య, స్పోర్ట్స్ స్కూల్ లో వెళ్లి పరిశీలించారు. గిరిజన ప్రాంతంలో ఉన్న స్కూల్ లో 3 గిరిజన ఉపాధ్యాయులున్నారు. మిగతా వారంతా గిజనేతర ఉపాధ్యాయులు వున్నారు. మహిళా డిగ్రీకాలేజీలో ప్రభుతం తక్షణమే లెక్చరర్స్ నియమించి, విద్యార్థుల భవిష్యత్ కాపాడా లని గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు నోగిలి అప్పన్న జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి నందు,అరుకు వెళ్లి మండల ప్రధాన కార్యదర్శి జర్రెల సాంబశివరావు, ఉపాధ్యక్షులు కిల్లో స్వామి,దొర మత్యరాజు.యస్. అప్పారావు, నాగరాజు, ప్రసాద్, జి.యస్.యు ప్రధాన కార్యదర్శి కమేశ్వరవు,లచ్చన్న, పలువురు గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాఫీ సహాయ సంచాలకులు అశోక్ భాధ్యతలు స్వీకరణ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఐటిడిఏ పి.హెచ్.ఓ ఎస్. అశోక్ ఐటిడిఏ ,కాఫీ ఎ డి గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.కాఫీ సహాయ సంచాలకులు పోస్ట్ ఖాళీగా ఉండటంతో పి హెచ్ ఓ కు భాద్యతలు అప్పగిస్తూ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అర్. గోపాల కృష్ణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు బుధవారం ఆయన. ఐటిడిఏ లో కాఫీ సహాయ సంచాలకులు బాధ్యతలు స్వీకరించారు. ప్రాజెక్ట్ అధికార తనమీద నమ్మకం తో అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో పనిచేసి ఏజెన్సీలో కాఫీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సంబంధిత అధికారులతో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రవి పట్టం శెట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆగస్టు 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తొలిసెషన్, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో సెషన్ కింద పరీక్షలు జరుగుతాయని అయన తెలిపారు. జిల్లాలో మొత్తం 28 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు వెళ్ళే విద్యార్థిని విద్యార్థులు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ మాస్కు ధరించి, సామాజిక దూరం పాటిస్తూ, శానిటైజర్ లను ఉపయోగించాలని అన్నారు. జిల్లాలో మొత్తం 18301 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు హాజరు కానున్నారని, సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 28 పరీక్షా కేంద్రాల్లో, మరియు స్టోరేజ్ కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ లైన్మెన్ లను నియమించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ తో పాటు పోలీస్ సిబ్బంది కూడా కచ్చితంగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు సంబంధిత తాసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలు జరుగు సమయాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాలకు వచ్చు విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులను కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు సౌకర్యం కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాల్లో మందులు ఓఆర్ఎస్ఎల్ ప్యాకెట్లు ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ వినోద్ బాబు, డిస్టిక్ ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాయం వెంకన్నను అర్ధరాత్రి హౌస్ అరెస్ట్ చేసిన కూనవారం పోలీసులు



**పాడేరు/ చింతూరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా బీజేపీ నేతలు ను ముందస్తు అరెస్టు లు చేశారు పోలీసులు చింతూరు వరద పర్యటన సందర్భంగా ముందు రోజు అర్ధరాత్రి 11:30 గం"లకు నన్ను కూనవారం పోలీసు సిబ్బంది హౌస్ అరెస్టు లు చేయటం బాధాకరం విషయమని మాజీ ఎంపీపీ బీజేపీ అసెంబ్లీ రంపచోడవరం కన్వీనర్ పాయం.వెంకయ్య తన ఆవేదన వ్యక్తం చేశాను.అరెస్ట్ చేయటం ద్వారా పోలవరం నిర్వాసితులకు న్యాయం కోసం పోరాటం చేసే తమని అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు.

నన్ను అరెస్ట్ చేసే బదులు రేపటి పర్యటన లో నిర్దిష్ట కాలవ్యవధిలో (6నెలలలో)ఆర్థిక నిధులు పునరావాస ప్యాకేజీ విడుదల చేసి ముఖ్యమంత్రి తన ఎన్నికల వాగ్దానం నిలుపుకోవలని పాయం.వెంకయ్య డిమాండ్ చేశారు.

# 30వ తేదీ వరకు దివ్యాంగ విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్



**చీడికాడ, (విశాఖ సమాచారమ్):** మండలంలో గల గ్రామాల్లో ఈ నెల 16 నుంచి 30 వరకు విద్యాశాఖ ఆదేశానుసారం దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు కొరకు స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు టి. అర్జాపురం మరియు చిలకవానిపాలెం గ్రామాల్లో ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు, సిఆర్పి రామారావులు దివ్యాంగ విద్యార్థులు గుర్తింపు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్ లో బడి బయట ఉన్న దివ్యాంగ పిల్లలను గుర్తించి దగ్గర్లో ఉన్న పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని, బడిఈడు పిల్లలు బయట కాకుండా బడిలోనే ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు అన్నారు.

దివ్యాంగ విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం వలన ప్రభుత్వం ద్వారా అన్ని రకాల రాయితీలు, సేవలు మరియు సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టిఅర్జాపురంలో పది మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు మండలంలో 60 మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రామారావు, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు పాల్గొన్నారు.

# మేయర్ సమక్షంలో కార్పొరేటర్ సునీత పుట్టినరోజు వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలోని 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిపారు. ఆమె ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆకాంక్షించారు. స్టాండింగ్ కమిటీ ఎన్నిక సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నేతలంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ చాంబర్ లో మాజీ మంత్రి కురసాల కన్నబాబు, వైసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పార్టీ ఉత్తర సమన్వయకర్త కేకే రాజు సమక్షంలో సునీత పుట్టిన రోజు వేడుకలు జరిపారు. కేక్ కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. మేయర్ మాట్లాడుతూ సునీత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, సహచర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# చుక్కా కి మళ్లీ భంగపాటు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో గడిచిన పంచాయతీ ఎన్నికల్లో పరవాడ మండలం నుంచి వైకాపా సీనియర్ నాయకుడిగా ఉన్న చుక్క రామునాయుడుకి పెందుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాత రెండో పదవి అంటూ ఇచ్చినటువంటి మాట ప్రకారం పెందుర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ విషయంలో మళ్ళీ మొండి చెయ్యి చూపించటంతో భంగపాటు తప్పలేదు. గత రెండు సంవత్సరములు జి.ఓ. పొడిగింపు పేరుతొ మొండి చెయ్యి చూపగా, ఇప్పుడు మళ్ళీ కొత్త జి.ఓ. పేరుతొ పాత చైర్మన్ ని మూడోసారి కూడా పదవిని పొడిగించడంతో చుక్కా వర్గం తీవ్ర నిరాశలోకి వెళ్లిపోయింది.

గడిచిన పంచాయతీ ఎన్నికల్లో తన గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు అందరి సమక్షంలో ఇచ్చిన మాటనే పక్కన పెట్టి జి.ఓ.ల పేరుతొ తనను అవమానిస్తూ అధిష్టానం తీసుకొన్న నిర్ణయం వలన పార్టీలో తనకు సరి అయిన గుర్తింపు లేదనే ఆలోచనలో చుక్కా.

అధికార పార్టీలో ఇలాంటి పరిణామాల వల్ల వైకాపా పెందుర్తి నియోజకవర్గములో కొంత మంది వైకాపా పెద్దల చేతులో కీలు బొమ్మగా మారి వాళ్ళు నంది అంటే నంది అంటూ తల ఊపుకొంటూ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేని స్థితిలోకి వెళ్ళిపోయి భగవాన్ శ్రీనివాస్ నారాయనుడు లీలలో మునిగి తేలుతుంది అని వైకాపా కార్యకర్తలు ప్రత్యక్షంగానే చర్చలు పెట్టుకొంటున్నారు. పెందుర్తి వైకాపా అధిష్టానం పిల్ల చేష్టలు,అనుభవరాహిత్యంతో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఏది బడితే అది వాగ్దానాలు చేసి, అప్పటికి వాళ్ళ మద్దతు కూడగొట్టుకొని ఇప్పుడు మాట తప్పుతుండడంతో వైకాపాకి చెందిన పెందుర్తి నియోజకవర్గ స్థాయి నాయకుల్లో అన్ని మండలాల్లో రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతుంది అనే అభిప్రాయం అధికార పార్టీలోని కార్యకర్తలలో వ్యక్తం అవుతుంది. సొంత పార్టీలో సీనియర్లకు ఒక వర్గం క్రింద ముద్ర వేసి, ఇటు మండల, గ్రామాలలో అటు పార్టీలో ప్రాధ్యానతలు తగ్గించి వాళ్ళ రాజకీయ భవిష్యత్ ను సొంత అధిష్టానమే పాగ పెడుతుంది అని, అన్ని వేళల తనకి భజన చేసే బృందాన్ని చుట్టూ ఉంచుకొని, పార్టీ గురించి మొదట నుంచి కష్టపడిన వారికి, పార్టీ సిద్ధాంతాలకు విలువను ఇచ్చే వాళ్ళకి తగిన గుర్తింపు ఇవ్వడం లేదని అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. దానికి ఉదాహరణగా ఇప్పుడు పార్టీలో సీనియర్ గా ఉన్న చుక్కాకి జరిగిన సంఘటననే ఉదాహరణగా చూపిస్తున్నారు.

ఏది ఏమైనా మండలంలో సీనియర్ గా ఉండి, పార్టీలో అందరి నాయకులను ఒకే తాటి మీదకి తీసుకువచ్చే సత్తా కలిగిన నాయకుడుగా ఉన్న చుక్కా రాము నాయుడుకి ఇస్తాము అన్న నామినేటెడ్ పదవి ఇవ్వకుండా ఇదుగో అదిగో అంటూ ఇప్పటి వరకు సాగదిస్తూ.. ఇప్పుడు మళ్ళీ మూడో సారి కూడా పాత చైర్మన్ నే నామినెట్ చేయడం వలన, పరవాడ మండలానికి వస్తుంది అనుకొన్న నామినేట్ పదవి చేజారినట్లు అయ్యింది అని పరవాడ మండల నాయకుల్లో అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా వైకాపా పార్టీ అధిష్టానం చుక్కాకు తగు న్యాయం చేసి పార్టీలో గుర్తింపు ఇవ్వాలని చుక్క వర్గీయులు కోరుతున్నారు.

# ఎన్టీపీసీ సింహాద్రి సహకారంతో బిజిలీ మహోత్సవం



**పరవాడ, ( విశాఖ సమాచారమ్):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, విద్యుత్ మంత్రిత్వ శాఖ ఎన్టీపీసీ సింహాద్రి సహకారంతో అనకాపల్లి జిల్లా చోడవరంలో బిజిలీ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడు ముత్యాలనాయుడు పాల్గొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2014లో ఉత్పత్తి సామర్థ్యం 2,48,554 మెగావాట్ల నుంచి నేడు 4,00,000 మెగావాట్లకు పెంపు, ఇది మన డిమాండ్ కంటే 1,85,000 మెగావాట్లు ఎక్కువ. భారతదేశం ఇప్పుడు తన పొరుగు దేశాలకు విద్యుత్‌ను ఎగుమతి చేస్తోంది

1,63,000 సీ కే యం ట్రాన్స్‌మిషన్ లైన్‌లు జోడించబడ్డాయి, మొత్తం దేశాన్ని ఒకే పౌనఃపున్యంతో ఒకే గ్రిడ్‌లోకి కలుపుతుంది. లడఖ్ నుండి కన్యాకుమారి వరకు మరియు కచ్ నుండి మయన్మార్ సరిహద్దు వరకు ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రిడ్‌గా ఉద్భవించింది.ఈ గ్రిడ్‌ని ఉపయోగించి దేశంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి 1,12,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు.2030 నాటికి మా ఉత్పాదక సామర్థ్యంలో 40% పునరుత్పాదక ఇంధన వనరుల నుండి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, కలెక్టర్ రవి సుబాష్, జిల్లా మెజిస్ట్రేట్, టి రామారావు, సి పి ఓ, టి మల్లయ్య, నోడల్ అధికారి పాల్గొన్నారు.

# అరటిపండ్లు తినడం వల్ల తక్షణ శక్తి



అరటి పండ్లు తినడం వల్ల తక్షణ శక్తి మనకి లభిస్తుంది. అదే విధంగా అరటి పండ్లు తినడం వల్ల కండరాలకు ఉపశమనం కూడా లభిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది కొనుగోలు చేసే పండ్లలో అరటి పండ్లు కూడా ఒకటి. చక్కటి పోషక పదార్థాలు అరటి పండ్ల ద్వారా మనం పొందొచ్చు. అరటి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్, ఫైబర్, ప్రొటీన్స్ మరియు ఇతర పోషకాలు ఉంటాయి. ఇక అరటి పండ్ల వల్ల కలిగే ఇతర ప్రయోజనాలను కూడా మనం చూద్దాం. కేవలం ఇది మాత్రమే కాకుండా చాలా ప్రయోజనాలను అరటి పండు ద్వారా మనం పొందొచ్చు.

**అరటిపండ్లతో లాభాలు..** అరటి పండ్లని మనం రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బ్లడ్ ప్రెషర్ తగ్గుతుంది. కాన్సర్ మరియు హార్ట్ ఎటాక్ రిస్క్ కూడా తగ్గుతుంది. ఇక ఇది ఇలా ఉంటే పొటాషియం అధిక శాతంలో అరటి పండ్లలో ఉంటుంది. నిజానికి ఒక అరటి పండ్లలో 455 మిల్లీ గ్రాముల పొటాషియం ఉంటుంది. మన గుండె ఆరోగ్యం పొటాషియంపై ఆధారపడి ఉంటుంది. పొటాషియం ఏం చేస్తుందంటే ఆర్టెరీస్ బాగా పని చేసేలా చేస్తుంది. అలానే న్యూరాన్స్, మజిల్స్‌కి పోషక పదార్థాలను పంపిస్తుంది. కిడ్నీలలో బ్లడ్ ఫిల్టరేషన్ అవ్వడానికి కూడా ఇది సహాయం చేస్తుంది.

**పెరుగుతున్న గుండె సమస్యలు..** కొత్తగా చేసిన స్టడీ ప్రకారం చూసుకున్నట్లయితే... గుండె సమస్యల బారిన పడకుండా ఉండాలంటే రోగులు పొటాషియం లెవల్స్ చెక్ చేయించుకోవాలి అని చెప్పారు డాక్టరు. అలాగే ఈ రీసెర్చ్ లో భాగంగా రీసెర్చర్లు తక్కువ పొటాషియం ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయని గుర్తించారు. ఈ మధ్య కాలంలో ప్రతీ ఒక్కరు కూడా గుండె సమస్యలతో బాధపడుతున్నారు. నిజానికి ఈ గుండె సమస్యలు బాగా ఎక్కువైపోయాయి. హృదయ సంబంధిత సమస్యల బారిన పడకుండా ఉండాలంటే వీలైనంత వరకు ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి.

సాధారణంగా హృదయ సంబంధిత సమస్యలు పొటాషియం లెవెల్స్ బట్టి రావడం జరుగుతుంది. అయితే ఈ రీసెర్చ్‌లో ఎలుకల పైన రీసెర్చ్ వేయగా పొటాషియం డైట్‌లో తక్కువగా ఉండటం వల్ల ఎరోటిక్ స్టిఫ్నెస్ లెవెల్స్ పెరిగాయని కనుగొన్నారు. తక్కువ పొటాషియం ఉండడం వల్ల arterial calcification మరియు aortic stiffness సమస్యలు కలుగుతాయని దీని ద్వారా తెలిసింది. డైట్‌లో పొటాషియం తగ్గితే అది ఎరోటిక్ స్టిఫ్ నెస్ పెంచేస్తుంది.

**హార్ట్ ఎటాక్ రాకుండా అరటిపండు..** కొత్త రీసెర్చ్ ప్రకారం చూస్తే.. అరటి పండ్లను రెగ్యులర్‌గా తింటే హార్ట్ స్ట్రోక్ మరియు హార్ట్ ఎటాక్ రాకుండా చేయొచ్చు. అరటిపండ్లు మరియు పొటాషియం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల బ్లాకేజ్ వంటి సమస్యలు కలగవు. ఆర్టెరీస్ ఆరోగ్యంగా ఉంచడానికి ఇవి సహాయ పడతాయి. ఒక అరటి పండు 10 శాతం పొటాషియం అవసరాలను తీరుస్తుంది. స్టడీ ప్రకారం చూసుకున్నట్లయితే... తక్కువ పొటాషియం ఉంటే 50 శాతం హార్ట్ స్ట్రోక్ రిస్కు పెరుగుతుంది.

ఎక్కువగా సాల్ట్ ని ఉపయోగించడం వల్ల బిపి పెరుగుతుంది. అదే విధంగా హార్ట్ ఎటాక్ మరియు స్ట్రోక్ వంటి వాటికి కూడా ఇది కారణమవుతుంది. అలానే అరటి పండ్లను తీసుకోవడం వల్ల హార్ట్ ఎటాక్ మరియు స్ట్రోక్ వంటి సమస్యల రిస్క్ తగ్గుతుంది కాబట్టి మీరు రెగ్యులర్ గా అరటి పండ్లను తీసుకోవడం మంచిది. అయితే పురుషులకంటే కూడా మహిళలు అరటి పండ్లు తీసుకోవడం వల్ల చక్కటి ప్రయోజనం పొందవచ్చు అని స్టడీ చెపుతోంది. ఏది ఏమైనా ఆరోగ్య నిపుణులు సాల్ట్‌ని తగ్గించమని చెబుతున్నారు. ఇక ఇదిలా ఉంటే అరటి పండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది దీంతో యూరిన్ ద్వారా సోడియం బయటికి వస్తుంది.

**జీర్ణ సమస్యలు :** అరటి పండ్లను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది అరటి పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది అలానే నీటి శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు అరటి పండ్ల లో ఎక్కువగా ఉండడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. ఒక మీడియం సైజు అరటి పండు తీసుకుంటే మనకి రోజులో కావాల్సినంత ఫైబర్ 10 శాతం అందుతుంది. ఎక్కువ ఫైబర్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ తగ్గుతుందని స్టడీ చెబుతోంది. అలానే అరటి పండ్లను తీసుకోవడం వల్ల గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్సర్ ని కూడా అరటి పండు తొలగిస్తుంది. అల్సర్‌తో బాధపడే వాళ్ళు అరటి పండ్లను తినొచ్చు పైగా అరటి పండ్లను తినడం వల్ల అల్సర్‌కి కారణమైన యాసిడ్ల ఉత్పత్తి అవ్వకుండా అడ్డుకుంటుంది అరటిపండు.

డిప్రెషన్ సమస్యతో బాధపడే వాళ్ళు అరటిపండ్లు తింటే డిప్రెషన్ నుండి బయటపడవచ్చు. అలాగే ఒత్తిడి కూడా ఉండదు. ఈ మధ్య కాలంలో చాలా మంది ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. నిజానికి ఆఫీస్‌లో పని వల్ల ఇంట్లో పనుల వల్ల ఎంతో ఒత్తిడికి చాలా మంది గురవుతున్నారు. అటువంటప్పుడు అరటి పండ్లు తింటే ఒత్తిడి నుండి బయట పడడానికి అవుతుంది. అరటి పండ్లను తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తిని కూడా పెంచుకోవచ్చు. కనుక జ్ఞాపక శక్తి తక్కువగా ఉన్నవాళ్లు రెగ్యులర్‌గా అరటి పండ్లు తీసుకోవడం మంచిది అదే విధంగా అరటి పండ్లను తీసుకోవడం వల్ల మూడ్ రెగ్యులేట్ అవుతుంది.

**డయాబెటిస్ , బీపి రాకుండా..:** అరటి పండ్లను తీసుకోవడం వల్ల డయాబెటిస్ రాకుండా కూడా ఉంటుంది ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక తీసుకుంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయి. అలాగే అధిక ఫైబర్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ రాకుండా ఉండొచ్చు. డయాబెటిస్ ఉన్న వాళ్ళు మాత్రం మోడరేషన్‌లో మాత్రమే అరటి పండ్లను తీసుకోవాలి గుర్తుంచుకోండి. దీంతో పాటుఅరటి పండ్లు తినడం వల్ల వీటిని కూడా కంట్రోల్లో ఉంచుకోవచ్చు. చాలా మంది ఈ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్ళు ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే తప్పకుండా అరటి పండ్లను తినాలి. పొటాషియం ఇందులో ఎక్కువగా ఉంటుంది కనుక మీకు సహాయం చేస్తుంది. పొటాషియం సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కార్డియో వాస్క్యులర్ సమస్యలను తగ్గిస్తుంది. తద్వారా బీపీ కంట్రోల్ లో ఉంటుంది.

అదే విధంగా హై బీపీ సమస్యతో బాధ పడే వాళ్ళు ఉప్పుని తగ్గించడం మంచిది సాల్ట్ ఎక్కువ ఉండే ఆహార పదార్థాలను తీసుకోకపోవడం వల్ల అద్భుతమైన లాభాలను మీరు పొందొచ్చు. బీపీ కూడా కంట్రోల్లో ఉంటుంది. ఒక మీడియం సైజు అరటి పండులో రోజుకి అవసరం అయ్యేంత పొటాషియంలో 10 శాతం మీకు అందుతుంది. కాబట్టి తప్పకుండా రెగ్యులర్‌గా ఒక అరటి పండును తీసుకోండి.

**క్యాన్సర్ రిస్క్ దూరం :** క్యాన్సర్ రిస్క్ తగ్గడానికి కూడా అరటి పండు సహాయం చేస్తుంది అలానే రక్తహీనత సమస్యతో బాధ పడే వాళ్ళు అరటి పండు తీసుకుంటే ఈ రక్తహీనత సమస్య తగ్గుతుంది.

అరటి పండ్లను తినడం వల్ల గర్భిణీలు కూడా ఎంతో ప్రయోజనం పొందొచ్చు. అరటిపండ్లలో ఉండే విటమిన్ బీ6 గర్భిణీలకు ఎంతో ప్రయోజనం కల్పిస్తుంది. అలానే పీఎంఎస్ సమస్యను తొలగించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. అలానే అరటిపండ్లని ఆరోగ్యానికి మాత్రమే కాకుండా అందానికి కూడా ఉపయోగిస్తారు. చాలా మంది ఫేస్ ప్యాక్ కింద కూడా వాడుతూ ఉంటారు. ఇలా కూడా అరటి పండు మనకి ఉపయోగ పడుతుంది.

చూశారు కదా అరటి పండ్ల వల్ల ఎంత ప్రయోజనమో అని... కాబట్టి రోజుకొక ఆపిల్ తినడం ఎంత ముఖ్యమో అరటి పండు తినడం కూడా అంతే ముఖ్యం కాబట్టి తప్పనిసరిగా అరటి పండుని ఏదో ఒక రూపంలో మీ డైట్‌లో చేర్చుకొని సమస్యల నుంచి బయటపడొచ్చు. తద్వారా సమస్యలేమీ లేకుండా ఆరోగ్యంగా ఉండడానికి అవుతుంది.

# రోజుకు ఎన్నిసార్లు, ఎంతసేపు బ్రష్ చేసుకోవాలి?



రోజూ ప్రతి ఒక్కరూ పళ్లు తోముకుంటారు. ఉదయం నిద్ర లేవగానే మొదట చేసే పని బ్రష్ చేసుకోవడమే. రాత్రంతా నిద్ర పోయిన తర్వాత పొద్దున లేవగానే నోటి నుండి దుర్వాసన వస్తుంది. అలాగే నోటిని శుభ్రంగా ఉంచుకోవాలంటే పళ్లు, నోరు కడుక్కోవడం తప్పనిసరి.

పళ్లు తోముకోకపోతే ఏమవుతుంది? రోజూ బ్రష్ చేసుకోవడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. నోటిని ఆరోగ్యంగా ఉంచుకుంటే.. సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని అంటారు వైద్యులు. నోటిలో తయారయ్యే బ్యాక్టీరియా వల్ల గుండె సంబంధిత జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘలాకి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టి రోజూ పళ్లు తప్పనిసరిగా బ్రష్ చేసుకోవాలని అంటారు వైద్య నిపుణులు.

బ్రషింగ్ అపోహలు? బ్రష్ చేసుకోవడంలో ఒక్కొక్కరు ఒక్కో రకంగా ఉంటుంది. దంతాలు తళతళ మెరిసిపోవాలంటే బ్రష్ నిండా పేస్టు పెట్టుకుని ఎక్కువ సేపు పళ్లు గట్టిగా రుద్దాలని చాలా మంది అనుకుంటారు. మరికొందరేమో టూత్ పేస్టుకు బదులు మౌత్ వాష్ వాడితే సరిపోతుందని చెబుతుంటారు. బ్రష్ సాఫ్ట్ గా ఉండాలని కొందరు, లేదు చాలా హార్డ్ గా ఉండాలని మరికొందరు చెబుతుంటారు.

అసలు పళ్లు ఎలా తోముకోవాలి? పళ్లు తోముకోవడానికి మరీ సాఫ్ట్ బ్రష్ వాడొద్దని, మరీ హార్డ్ బ్రష్ కూడా వాడొద్దని డెంటిస్టులు చెబుతున్నారు. చాలా హార్డ్ గా ఉండే బ్రిజిల్స్ వల్ల దంతాలపై ఉండే ఎనామిల్ పొర తొలిగిపోతుంది. మరీ సాఫ్ట్ గా ఉండే బ్రష్ వాడితే పళ్లు సరిగ్గా శుభ్రం కావు. కాబట్టి మధ్యస్తంగా ఉండే బ్రష్ లు వాడాలని చెబుతుంటారు వైద్యులు. అలాగే ఎక్కువ సేపు తోమవద్దని సూచిస్తున్నారు డెంటిస్టులు. చాలా సేపు బ్రష్ వేస్తే పళ్లపై ఉండే ఎనామిల్ పొర తొలగిపోతుంది. కాబట్టి 2 నుండి 3 నిమిషాల పాటు బ్రష్ చేసుకోవాలి. టూత్ పేస్టు కూడా ఎక్కువగా కాకుండా తక్కువ మొత్తంలో పెట్టుకోవాలని గుర్తుంచుకోవాలి. సరైన పద్ధతిలో పళ్లు తోముకుంటే నోరు చక్కగా శుభ్రం అవుతుంది. టూత్ పేస్టులో ఉండే ఫ్లోరైడ్ వల్ల పళ్లు శుభ్రపడతాయి.

బ్రషింగ్ కి బదులు మౌత్ వాష్ వాడొచ్చా? కొందరు పళ్లు తోముకోకుండా కేవలం మౌత్ వాష్ వాడితే సరిపోతుందని అనుకుంటారు. కానీ అది ఏమాత్రం పని చేయదని చెబుతున్నారు డెంటిస్ట్ లు. బ్రష్ చేసుకున్న తర్వాత మౌత్ వాష్ వాడాలని సూచిస్తున్నారు. మౌత్ వాష్ తో పుక్కిలించడం వల్ల దంతాల మధ్య ఇరుక్కుపోయిన ఆహార పదార్థాలు, క్రిములు తొలగిపోతాయి. అలాగో నోటి దుర్వాసన దూరం అవుతుంది. మౌత్ వాష్ లో ఉండే నూనెల వల్ల నోటిలోని క్రిములు, ఆహార పదార్థాలు పోతాయి. అలాగే మౌత్ వాష్ తో గార్గిలింగ్ చేయవద్దని వైద్యులు సూచిస్తున్నారు.


రోజుకు ఎన్నిసార్లు బ్రష్ చేసుకోవాలి? ప్రతి ఒక్కరూ ఉదయం నిద్ర లేచిన తర్వాత బ్రష్ చేసుకుంటారు. తర్వాత మిగతా కార్యక్రమాల్లో నిమగ్నమవుతారు. మరికొందరు ఉదయం నిద్ర లేచిన తర్వాత.. అలాగే పడుకునే ముందు బ్రష్ చేసుకుంటారు. డెంటిస్టులు చెప్పేది ఏమిటంటే.. రోజులో ఒక్క సారి కంటే రెండు సార్లు పళ్లు తోముకునే వారి దంతాలు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ఉదయం చేసే బ్రషింగ్ వల్ల నోటి దుర్వాసన పోవడంతో పాటు నోరు శుభ్రం అవుతుంది. అలాగే అన్నం తిని పడుకునే ముందు బ్రషింగ్ చేయడం వల్ల పళ్ల మధ్య ఇరుక్కున్న ఆహార పదార్థాలు తొలగిపోతాయి. క్రిములు పోతాయని వైద్యులు చెబుతున్నారు.

ఫ్లాసింగ్ వల్ల పళ్ల మధ్య గ్యాప్ ఎక్కువవుతుందా? సన్నని దారంతో పళ్ల మధ్యలో శుభ్రం చేసుకోవడాన్ని ఫ్లాసింగ్ అంటారు. ఫ్లాసింగ్ ను రోజూ ఒక్కసారి అయినా చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. దీని వల్ల పళ్ల మధ్యలో గ్యాప్ వస్తుందని కొందరు అనుకుంటారు. కానీ పూర్తిగా అపోహేనని వైద్యులు చెబుతున్నారు. సరైన పద్ధతిలో ఫ్లాసింగ్ చేయడం దంత సంరక్షణకు శ్రేయస్కరం అని అంటున్నారు. పళ్ల సందుల్లో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం వల్ల నోటి ఆరోగ్యం, చిగుళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని అంటున్నారు.

చిన్నపిల్లలు బ్రష్ చేసుకోవచ్చా? రెండేళ్లు దాటిన పిల్లలకు మాత్రమే బ్రషింగ్ చేయించాలి. మరీ చిన్న పిల్లలకు బ్రష్ చేయడం అవసరం లేదని చెబుతున్నారు వైద్యులు. వారికి కూడా పిడియాట్రిక్ టూత్ పేస్టుతోనే పళ్లను శుభ్రం చేయాలని సూచిస్తున్నారు. పెద్దలకు దంతాల శుభ్రత ఎంత ముఖ్యమో పిల్లలకూ అంతే ముఖ్యమని అంటున్నారు డెంటిస్టులు. వారు తినే ఆహారం దంతాల మధ్యలో ఇరుక్కునే అవకాశం ఉంటుందని, దానిని తొలగించుకోకపోతే క్రిములు, బ్యాక్టీరియా చేరి పాల దంతాలు పాడవుతాయని చెబుతున్నారు వైద్యులు. ఏడాది నుండి రెండేళ్ల మధ్య ఉన్న పిల్లల నోటిని నీటితో శుభ్రం చేయాలని పేర్కొంటున్నారు.

దంత సమస్యలు వస్తే డాక్టర్ ను సంప్రదించాలి సమస్య వచ్చినప్పుడు వైద్యుల వద్దకు వెళ్లవచ్చులే అనుకుంటే పొరపాటేనని అంటున్నారు. నోటి సమస్యలు చాలా వరకు ఎలాంటి నొప్పి, లక్షణాలు లేకుండానే వస్తుంటాయి. ఇలాంటి సమయాల్లో నిర్లక్ష్యం చేస్తే సమస్యల మరింత ముదురుతుందని వెల్లడిస్తున్నారు.

# చల్లని నీటితో స్నానం చేస్తే.. హార్ట్ ఎటాక్ వస్తుంది



ఈ మధ్య కాలంలో గుండెపోటు ముప్పు ఎక్కువైంది. గుండెలో ఎడమ వైపు రక్త సరఫరా చేసే నాళాల్లో బ్లాకులు ఏర్పడినపుడు హఠాత్తుగా గుండెపోటు వస్తుంది. పూడికల మూలంగా గుండెకు రక్త సరఫరా తగ్గుతుంది. కొన్నిసార్లు పూడికలు ఉన్నట్టుండి రక్తనాళం గోడ నుంచి విడిపోవచ్చు. దీంతో రక్తనాళం చిట్లిపోయి రక్తం గడ్డకట్టొచ్చు. దీంతో రక్తనాళం మూసుకుపోయి, రక్త సరఫరా పూర్తిగా నిలిచిపోతుంది. ఇది గుండెపోటుకు దారితీస్తుంది.

వయస్సు, కుటుంబ చరిత్ర, హైపర్‌టెన్షన్, కొలెస్ట్రాల్ స్థాయిలు, డయాబెటిస్ వంటి అనేక కారణాల వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. స్మోకింగ్, జీవనశైలిలో మార్పులు, ఒత్తిడి కారణంగానూ హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉంది. కొన్ని సార్లు షవర్ కారణంగా గుండె పోటు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చల్లటి నీటితో స్నానం చేస్తే.. హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

**గుండెపై ప్రభావం చూపే.. చన్నీటి స్నానం :** చన్నీటి స్నానం వల్ల గుండెకు ప్రమాదమని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా గుండె సమస్యలతో బాధపడేవారు, చన్నీటి స్నానం చేస్తే గుండెపోటు, హార్ట్ బీట్ తేడా వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. చల్లని నీరు శరీరానికి షాక్ ఇస్తుందని, దీనివల్ల చర్మంలోని రక్తనాళాలు సంకోచించబడతాయి. దీని వల్ల శరీరంలో రక్త ప్రసరణ నెమ్మదిగా జరుగుతుంది. దీన్ని భర్తీ చేయడానికి, శరీరం మొత్తం రక్తాన్ని పంప్ చేయడానికి గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభిస్తుంది. ఇది మీ రక్తనాళాలపై ఒత్తిడి పెంచుతుంది.

**కోల్డ్ షాక్ రెస్పాన్స్..** ఫిట్‌గా, ఆరోగ్యాంగా ఉన్నవారూ చల్లని నీటితో షవర్ చేస్తే.. గుండె పోటు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. చల్లని నీరు రక్తనాళాలను సంకోచానికి గురిచేస్తుందని, దీని వల్ల గుండె పోటు వచ్చే ప్రమాదం ఉంది. వేడి వాతావరణంలో, అకస్మాత్తుగా చన్నీటి స్నానం చేస్తే.. హార్ట్ ఎటాక్ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుందని పరిశోధనలో తేలింది.

చల్లటి నీటిలో సడెన్‌గా మునిగితే శరీరానికి హాని జరిగే అవకాశం ఉందని జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ ప్రచురించిన ఒక అధ్యయనం తెలిపింది. ఇది కోల్డ్ షాక్ రెస్పాన్స్ అని పిలిచే.. న్యూరోజెనిక్ కార్డియో-రెస్పిరేటరీ ప్రతిస్పందనలకు దారి తీస్తుంది. దీని వల్లో హైపర్‌వెంటిలేషన్, శ్వాస ఆడకపోవడం, భయాందోళనలకు దారితీస్తుంది. దీని వల్ల హార్ట్ బీట్‌లో మార్పులు, గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..**

చల్లటి నీటితో స్నానం చేయడానికి బకెట్ బాత్ బెస్ట్ ఆప్షన్. కోల్డ్ షాక్‌ను నియంత్రించడానికి.. వాటర్ ఫ్లో కంట్రోల్ చేయవచ్చు. షవర్ బాత్ చెయ్యాలనుకుంటే.. వాటర్ ఫ్లో తక్కువగా ఉండేలా సెట్ చేసుకోండి. మీ బాడీ టెంపరేచర్ మారడానికి కొంత టైమ్ దొరుకుతుంది. కోల్డ్ షాక్‌ను నియంత్రించడానికి, ముందుగా గోరువెచ్చని నీటితో స్నానం స్టార్ట్ చేసి, ఆపై చల్లని నీటితో స్నానం చేస్తే మంచిది.

# మునగాకుల టీ తాగితే ఆరోగ్యానికి మేలు



మునగ ఆకుల్లో అద్భుత ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల తీవ్రమైన వ్యాధులు దూరంగా ఉంటాయి. మునగ ఆకుల్లో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, విటమిన్-ఎ, సి, బి కాంప్లెక్స్, బీటా-కెరోటిన్, అమైనో యాసిడ్స్, ఫినోలిక్‌లతో పాటు, 40 కంటే ఎక్కువ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. మునగ ఆకుల్లో యాంటీట్యూమర్, యాంటిపైరేటిక్, యాంటీపైలెప్టిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ అల్సర్, యాంటిస్పాస్మోడిక్, డైయూరిటిక్, యాంటీహైపెర్టెన్సివ్, యాంటీ డయాబెటిక్, హెపాటోప్రొటెక్టివ్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. మునగ ఆకులను కూరగా వండుకుని తినడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అంతే కాకుండా ఆకులను ఎండబెట్టి పొడి చేసి తినవచ్చు. ఆయుర్వేదంలో , ఈ ఆకులను అనేక వ్యాధుల చికిత్సలో ఉపయోగిస్తారు. ఖాళీ కడుపుతో మునగ ఆకుల టీ తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఒక అధ్యయనం ప్రకారం, మునగ ఆకులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇది శరీరంలో ఇన్ఫ్లమేషన్ వల్ల కలిగే సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు సహాయపడతాయి. మునగ ఆకుల్లో ఉండే బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మునగ ఆకుల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇది గుండె సమస్యలను దూరంగా ఉంచుతుంది.

**డయాబెటిస్‌కు చెక్..** మునగ ఆకు టీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మునగ ఆకుల్లో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయని ఓ అధ్యయనం వెల్లడించింది. రక్తాన్ని శుభ్రపరచడంలో మునగ ఆకులు ఉపయోగపడతాయి. మునగ ఆకు టీ మీకు నచ్చకపోతే.. మునగ ఆకు ట్యాబ్లెట్స్ తీసుకోవచ్చు.

**బరువు తగ్గుతారు..** మునగ ఆకులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పేగులలో నిల్వ ఉండే కొవ్వును తొలగించడానికి సహాయపడతాయి. మునగ ఆకుల్లో క్రోరోజెనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది అధిక బరువును తగ్గిస్తుంది. స్థూలకాయం, అధిక బరువు సమస్యతో బాధపడేవారు మునగ ఆకు టీ తీసుకుంటే మంచిది. మునగ ఆకు టీ తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

**హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది..** మునగ ఆకుల టీ హైపర్‌టెన్షన్ పేషెంట్స్‌కు సహాయపడుతుంది. మునగ ఆకుల్లో క్వెర్సెటిన్ అనే పోషకం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. మునగ ఆకులోని యాంటీ ఆక్సిడేటివ్ లక్షణాలు, బీపీ పేషెంట్స్ ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడటానికి సహాయపడుతుంది. హైపర్‌టెన్షన్ పేషెంట్స్ రోజు మునగ ఆకుల టీ తాగితే మంచిది.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది..** రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తప్పనిసరిగా మునగ ఆకులను తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. మునగ ఆకు మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు, అంటు వ్యాధుల నుంచి దూరంగా ఉండటానికి మునగ ఆకు టీ తీసుకుంటే మంచిది.

కిడ్నీలో రాళ్లు తొలగుతాయి..

కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే తప్పనిసరిగా మునగ ఆకులను తినాలని సూచిస్తున్నారు. కిడ్నీలోని రాళ్లను కరిగించి మూత్ర ద్వారా బయటకు వెళ్లేందుకు సహకరిస్తాయి. కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడేవారు మునగ ఆకు టీ తాగితే మంచిది.

మునగ ఆకు టీ ఎలా తయారు చేయాలి..

మునగ ఆకు టీ తయారు చేసుకోవడం చాలా ఈజీ. మునగ ఆకు పౌడర్ ఈ రోజుల్లో ఆన్‌లైన్‌లో, కిరాణా దుకాణాల్లో సులభంగా దొరుకుతుంది. ఒక స్పూన్ మునగ ఆకు పొడిని నీటిలో మరగబెట్టి, ఆ తర్వాత ఫిల్టర్ చేయాలి.

. అయితే, మీరు బ్రాండ్లు, ప్యాకేజ్డ్ పౌడర్‌లను నమ్మకపోతే, మీ ఇంట్లోనే సులభంగా పౌడర్‌ను తయారు చేసుకోవచ్చు. మీరు చేయవలసిందల్లా కొన్ని తాజా మునగ ఆకులను తెచ్చుకోండి. వాటిని చక్కగా నీడలోఆరబెట్టండి , ఆపై పౌడర్ లా చేసుకొని దీని టీ చేసుకోవచ్చు. ఇలా పౌడర్ చేసుకోడానికి మీకు సమయం లేదనిపిస్తే..మీరు ఆకులని కూడా శుభ్రం చేసి, కొన్ని నిమిషాల పాటు వాటిని నీటిలో మరగబెట్టండి. ఇన్ని లాభాలున్న మునగాకులని మీ డైట్‌లో చేర్చుకుంటే ఎన్నో లాభాలు ఉంటాయి.

# విద్యుత్ వినియోగదారులు ఉత్పత్తిదారులుగా మారాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విద్యుత్ వినియోగదారులు ఉత్పత్తిదారులుగా మారాలని జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం గిరిమిత్ర భవనం లో జరిగిన ఆజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన బిజిలి (విద్యుత్) మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సంధర్బంగా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ఇంటింటికి విద్యుత్తు, గ్రామాల విద్యుదీకరణ, విద్యుత్తు పంపిణీ, విద్యుత్తు పథకాలు, విద్యుత్తు కార్యక్రమాల విధానం, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతిని, విజయాలను తెలియజేస్తూ బిజిలి(విద్యుత్) మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అనేక సంవత్సరముల క్రితమే దేశంలోనే 90శాతం విద్యుతీకరణ సాధించిన రాష్ట్రంగా నిలిచిందన్నారు. సాంప్రదాయేతర ఇందనవనరులు వినియోగించి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. సోలార్ విధ్యుత్ పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తున్నదని, విద్యుత్ వినియోగదారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకొని వారికి కావలసిన విధ్యుత్ ఉత్పతి చేసుకొని, మిగిలిన విద్యుత్ తిరిగి విద్యుత్ సంస్థలకు అమ్మడం ద్వారా ఆర్జన చేయవచ్చునని తెలిపారు. సోలార్ విద్యుత్ ప్రోత్సహించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యుత్ ఉద్యోగులకు తెలిపారు. రైతులు కూడా తమ వ్యవసాయ మోటార్లకు సోలారు విద్యుత్ అమర్చుకొని నిరంతరం విద్యుత్ పొందవచ్చునని తెలిపారు.




శాసనసభ్యులు అలజంగి జోగారావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో నూరు శాతం గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించిందని తెలిపారు. జిల్లాలో సుమారు లక్ష విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, 14 సబ్ స్టేషన్లు, 3200 ట్రాన్సఫార్మర్లు లతో నూరు శాతం విద్యుదీకరణ సాధించామన్నారు. జగనన్న కాలనీలకు విద్యుత్ ఏర్పాటుకు కావలనసిన నిధులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నదని, అదే విధంగా ఎస్.సి., ఎస్.టి. వర్గాలకు 250 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం పార్వతీపురం తో పాటు కొన్ని మారుమూల ప్రాంతాలను స్కాడా కనెక్షన్ లో ఉంచడం వలన కొన్ని రోజుల క్రితం విద్యుత్ యిబ్బందులు ఏర్పడ్డాయని, ప్రస్తుతం వాటిని తొలగించి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా బలిజపేట, సీతానగరం ప్రాంతాలు స్కాడా కనెక్షను లో ఉన్నాయని త్వరలోనే వాటికి కూడా నిరంతర విద్యుత్ అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్వతీపురం పట్టణంలో 16 కె.వి. ట్రాన్స్ ఫార్మనర్లు 250 ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. బిజిలి (విద్యుత్) మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో ఎక్కువరేటుకు కరెంటు కొనుగోలు ఒప్పందాలను రద్దుచేసి, తక్కువధరకు విద్యుత్ కొంటున్నట్లు తెలిపారు.

బిజిలి మహోత్సవ నోడల్ అధికారి మరియు ఎన్.టి.పి.సి సీనియర్ మేనేజర్ జె.ఎస్.ఎన్.వి.ప్రసాద్ మాట్లాడుతూ శక్తి,నూతన, పునరుత్పాదన, విధ్యుత్ ప్రాధాన్యత లను తెలియజేస్తూ శక్తి-2047 పేరుతో విద్యుత్ రంగవిజయాలు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. 2014 నుండి అరవై శాతం విద్యుత్ ఉత్పాదన పెంచినట్లు తెలిపారు. దేశమంతా ఒకే గ్రిడ్ గా అనుసంధానం చేసి, మిగులు విద్యుత్ పొరుగుదేశాలకు కూడా సరఫరా చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 2015 నాటికి రోజుకు 12 గంటలు ఉన్న విద్యుత్ సరఫరా నేడు 22 గంటలకు పెంచినట్లు తెలిపారు. పారిశ్రమలు, షాపులు, ఇతర విద్యుత్ వినియోగదారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహలను వినియోగించుకొని తక్కువ ఖర్చుతో సోలారు ప్లాంటు ఏర్పాటు చేస్తుకోవ్చని తెలిపారు.

ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.వి.కృష్ణ, పార్వతీపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బోను రాజేశ్వరి పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ రంగం ప్రగతిపై సినిమా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా విద్యుత్ ఉద్యోగులు ఆర్.టి.సి. బస్టాండు నుండి ఉజ్వల భారత్- ఉజ్వల విద్యుత్ ప్రచార ర్యాలీ నిర్వహించారు.

## మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘ ఇంజనీరింగ్ విభాగంలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేయుచున్న కార్మికులు పార్వతీపురం మన్యం జిల్లా, సిఐటియు అధ్యక్షులు,గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో పార్వతీపురం పురపాలక సంఘ కార్యాలయం ముందు నిరసన తెలిపి!అనంతరం మా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎఫ్ఎసి కమిషనర్ ఆనంద్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూఇంజనీరింగ్ లో 28 విభాగాలలో పనిచేయుచున్న కార్మికులకి జీవో నెంబర్ 30 ప్రకారం స్కిల్డ్ సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లించాలని, ఐటిఐ ఇతరత్రా సర్టిఫికేట్లు లేవనే షాక్ తో ఆ జీతములు చెల్లించడం లేదని, 15 నుండి 20 సంవత్సరాలు అనుభవం కలిగిన వారందరికీ ఆ ప్రాతిపదికన జీతాలు ఇవ్వాలని అలాగే 109 జీవో ఇంజనీరింగ్ కార్మికులకి కంప్యూటర్ ఆపరేటర్లకి వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము గణపతి, తాడ్డి వినయ్ ఏ.తాతబాబు డి. ఈశ్వరరావు సాసుబిల్లి మధు,డి.రాజకుమార్ సిహెచ్ చిన్నికృష్ణ,వసంత కుమార్ ఎన్ ఎన్ జ్యోతి పి శ్రీనివాసరావు సిహెచ్ క్రాంతి కుమార్ మరియు అత్యధిక శాతం కార్మికుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి




శ్రీకాకుళం: మూడు నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనాన్ని రద్దు చేయాలని, అన్ని పాఠశాలలలో తెలుగు ఆంగ్ల మాధ్యమాలు కొనసాగించాలని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు జీవో నెంబర్ 117 లోని అసంగతాలను తొలగించాలని, ఏపీటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి డిమాండ్ చేశారు. వందరోజుల ఉపాధ్యాయుల ఉద్యమంలో భాగంగా వారం రోజులుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాను ఈరోజు ఆయన ప్రారంభించి ఉపన్యాసించారు, ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తీరాలని భానుమూర్తి పేర్కొన్నారు. గురుకుల సొసైటీలు, మోడల్ స్కూల్స్, కె.జి.బి.విలలో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు విధానాలను రద్దుచేయాలనీ. అన్ని సొసైటీలను విద్యాశాఖలో విలీనం చేయాలనీ. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వాన్ని ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ పేర్కొన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలనీ ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పైడి శ్రీరామ్ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, పంచాయితీరాజ్, మునిసిపల్, గురుకుల పాఠశాలలలో తెలుగు, ఆంగ్లమాధ్యమాలను రెండింటినీ కొనసాగించాలనీ,11వ పి.ఆర్.సిలో ఫిట్మెంట్ను 27%కి తగ్గకుండా మంజూరు చేయాలనీ, ఏపీటిఎస్ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి మక్కా గంగేశ్వరి, పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలనీ, కరోనాతో మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలనీ, ప్రావిడెంట్ ఫండ్, ఏ.పి.జి.ఎల్.ఐ. డి.ఎ బకాయిలు, సంపాదిత సెలవు, మెడికల్ రీయింబర్స్మెంట్, గత కాలపు ఎరియర్లు మొదలైన వాటిని వెంటనే చెల్లించాలనీ, మునిసిపల్ ఉపాధ్యాయులకు పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలనీ. ప్రధానోపాధ్యా యులకు, డి.డి.ఓ అధికారాలను ఇవ్వాలి. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలనీ ఐ.టి.డి.ఎ పండిట్ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలనీ. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలనీ, జిల్లా కార్యదర్శి డి వీరయ్య పేర్కొన్నారు.

ఈ డిమాండ్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు. ఈనెల 21వ తేదీన ప్రారంభమైన ధర్నా నేటి వరకు కొనసాగి, ఈరోజు ముగించారు. ఈరోజు కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు హెచ్ వి సత్యనారాయణ, బివి రమణ, నల్లి అప్పలనాయుడు, కె రాజారావు, స్టేట్ కౌన్సిలర్లు పైడి శ్రీరామ్ మూర్తి, జి రాజేష్, జిల్లా కార్యదర్సులు ఎస్ చాణక్య, డి వీరయ్య, మక్కా గంగేశ్వరి, ఎచ్చెర్ల మండల శాఖ అధ్యక్షులు కె మురళీధర్, ప్రధాన కార్యదర్శి పొన్నాడ నాగేంద్ర, సోంపేట మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి తిరుపతిరావు, జి సిగడాం ప్రధాన కార్యదర్శి కే వెంకటరమణ, హెచ్ సుబ్బారావు, కె తేజేశ్వర రావు, పి సత్యారావు, సోంపేట, ఎచ్చెర్ల, జి సిగడాం మండలాల నుంచి పెద్ద సంఖ్యాలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓం కారం విశిష్టత

మనలో చాలా మంది ప్రశాంతత కోసం నిశ్శబ్దాన్ని కోరుకుంటారు.

అలాగే ఎందరో శ్రవణా నందం కలిగించే శబ్దాన్ని సంగీతం రూపం లో ఆస్వాదిస్తారు.

పంచ భూతాల్లో శబ్దం అన్నింటికమే ముందు ఉంటుందని పండితులు చెబుతారు.

ఆ శబ్దం ఆకాశం నుంచి వస్తుంది.

శబ్దానికి ఆధారం ఓం కారం.

నిజానికి ఓం కారం ప్రతి దేహం లో ఉంటుంది.

'ఓం' అని శబ్దం చేయగానే, ఆ తరంగాల తో దేహం పులకిత మవుతుంది.

'ఓం' అన్నది మంత్రం కాదు.

మత సంబంధ మైనది అసలే కాదు.

వేదాల లో నిక్షిప్తమైన ఓం కార నాదం మానవ ఆరోగ్య రహస్యానికి ఒక సూత్రం.

ప్రాచీన కాలం లో ఋషులు వాతవరణ ప్రతి కూల పరిస్థితులను తట్టుకుని ఉపవాస దీక్షల లో కూడా ఆరోగ్య వంతం గా ఉండటం వెనుక ఓం కార నాదమే రహస్యం.

విదేశాల్లోని విశ్వ విద్యాలయాల్లో జరిపిన పరిశోధనల్లో సైతం ఓం కారం మృత్యుంజయ జపం అని బయటపడింది.

ఓం కారాన్ని మతానికి ముడి పెట్టడం వల్ల ఓం కారం చేసే మేలు పరిమిత మవుతుంది.

ఓంకారం ఉచ్చరించడం వల్ల కలిగే ప్రయోజనాలు

నాభి లోంచి లయ బద్ధం గా ఓం కార పదాన్ని పలక గలిగితే మానవుడి ఆరోగ్యం పరిపూర్ణం గా ఉంటుంది.

# సచివాలయం వ్యవస్థ ద్వారా లక్షలాది నిరుద్యోగుల బ్రతుకులలో వెలుగు




పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): :గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులను శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించిన రాష్ట్ర సీఎం వైయస్ జగన్ కి పుస్పాభిసేఖం, క్షీరాభిషేకం చేసి పెద్ద యెత్తున కృతజ్ఞతలు తెలుపుకున్న పార్వతీపురం మండలం సచివాలయం ఉద్యోగులు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామ స్థాయిలో పూర్తి స్థాయిలో ప్రభుత్వ సేవలను అందించేందుకు తీసుకు వచ్చిన గ్రామ, వార్డు సచివాలయం వ్యవస్థ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ప్రజలకు సేవ చేసే మహా భాగ్యం కల్పించన గొప్ప దార్శనికులు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి గఅని పార్వతీపురం మండలం పరిధిలో గల సచివాలయం ఉద్యోగులు సీఎం వైయస్ జగన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. ఒక గొప్ప ఉద్దేశంతో మనసీఎం వైయస్ జగన్ మీమీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందించాలి అని, మిమ్ములను మీరు నిరూపించుకునే అవకాశం మీ చేతుల్లో ఉంది అని, నేడు రాష్ట్రంలో గొప్ప పాలనను అందిస్తున్న సీఎం వైయస్ జగన్ గారి వైపు దేశం అంతా నేడు చూస్తుంటే ఆయన మాత్రం మీ వైపు చూస్తున్నారు అని అది మీపై పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనం అని, మీకు ఇచ్చిన ప్రాధాన్యత ఏపాటిదో మీకు ఇప్పటికే అర్థం ఐయి ఉంటుంది అని కావున మీరంతా మరింత బాధ్యతా యుతంగా మీ విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా మీరంతా కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.


ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాటలాడటం జరిగినది. ఈ కార్యక్రమం నిర్వహకులు అయిన సచివాలయం ఉద్యోగుల నుంచి కొంత మంది మాట్లాడుతూ తమకు ఈ వ్యవస్థ ద్వారా భవిష్యత్తు ప్రసాదించిన గొ, సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డి గారికి తామంతా జీవితాంతం రుణపడి ఉంటామని తెలుపుతూ ఎమ్మెల్యే గారి సమక్షంలో ఉద్యోగులు అంతా కలిసి సీఎం గారి చిత్ర పఠానికి పుస్పాభిసేఖం, క్షీరాభిషేకం నిర్వహించి ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు ఎంపీపీ మజ్జి శోభారాణి, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపిడిఓ ఎల్ వెంకట అప్పారావు, ఈఓపిఆర్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, సచివాలయం ఉద్యోగులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారికి లక్ష పుష్పాలంకరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా ఈనెల 31న లక్ష పుష్పాలతో అమ్మవారికిఅలంకరణ చేయనున్నట్టు ఆలయకార్య నిర్వహణ అధికారి బుద్ధ లక్ష్మీ నగేష్ తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా నగేష్ కోరారు.

# మైనారిటీల ఉపకార వేతనాలకు ధరఖాస్తుల స్వీకరణ



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): మైనారిటీ విద్యార్థులు ప్రీమెట్రిక్, పోస్టు మెట్రిక్ జాతీయ ఉపకార వేతనాలు పొందుటకు దరఖా స్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి వి.విజయకుమార్ తెలిపారు. ఈ మేరకు బుధ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రీ మెట్రిక్ విద్యార్థులు సెప్టెం బర్ 30వ తేదీ వరకు, పోస్ట్ మెట్రిక్ మరియు మెరిట్ కం మీన్స్ జాతీయ ఉపకార వేతనాలు పొందుటకు అక్టోబ రు 31వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖా స్తులు సమర్పించవచ్చని ఆయన పేర్కొ న్నారు. జాతీయ ఉపకార వేతనాలు పొం దుటకు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాల పోర్టల్ www.scholar-ships. gov.in వెబ్ సైట్ లో దరఖాస్తులు చేయాలని ఆయన వివరించారు. జిల్లాలో గల అర్హులైన మైనారిటీలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్ లు, జైనులు, బుద్ధులు, పార్శీకులు, సిక్కు విద్యార్థులు ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ మరియు మెరిట్ కం మీన్స్ జాతీయ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేయాలని ఆయన కోరారు. గతంలో పొందిన అభ్యర్థులు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

ఇకెవైసి ద్వారా నమోదు కావలసిన కళాశాలలు, పాఠశాలల యాజమాన్యం కూడా వెంటనే రిజిష్టరు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాల, కళాశాలలో విద్యార్థులచే జాతీయ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేయించాలని ఆయన సూచించారు. ఆన్ లైన్ లో వచ్చిన జాతీయ ఉపకార వేతనముల (ప్రీమెట్రిక్) దరఖాస్తులు పాఠశాల యాజమాన్యాలు అక్టోబర్ 16వ తేదీ లోగా, పోస్ట్ మెట్రిక్ మరియు మెరిట్ కం మీన్స్ దరఖాస్తులను కళాశాలల యాజమాన్యాలు నవంబర్ 15వ తేదీ లోగా విజయనగరం మైనారిటీ సంక్షేమ కార్యాలయానికి ఆన్ లైన్ లో సమర్పించాలని ఆయన అన్నారు. వివరాల కోసం విజయనగరంలో కలక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయానికి స్వయంగా గాని, ఫోన్ ద్వారా 9848511483, 8897474626 గాని సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. అర్హత గల మైనారిటీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మాజీ, తాజా చైర్పర్సన్ లు ఇద్దరూ మారుతీనగర్ ను గాలికొదిలేశారు



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): మాజీ, తాజా మున్సిపల్ చైర్ పర్సన్ లు ఇద్దరు పార్వతీపురం మున్సిపాలిటీలోని 14వ వార్డులోని మారుతీ నగర్ సమస్యల ను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని జనసేన పార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం మారుతీ నగర్ ప్రజల పిలుపు మేరకు జనసేన పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, రెడ్డి కరుణ, వంగల దాలి నాయుడు, వంగలపూడి నాని, గంగిరెడ్ల జగదీష్, సిరి పురుపు గౌరీ శంకర్, బమిడిపాటి కృష్ణ చైతన్య తదితరులు 14వ వార్డులోని మారుతి నగర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు జనసేన పార్టీ నాయకులు వద్ద కాలనీ సమస్యలు ఏకరు పెట్టారు. గత 20 ఏళ్లుగా మెయిన్ రోడ్డుకు ప్రక్కనే ఉన్న మారుతీ నగర్ లో నివాసం ఉంటున్న తమ కాలనీకి కనీసం రోడ్డు సదుపాయం కల్పించకపోవడం అన్యాయం అన్నారు. పలుమార్లు సంబంధిత మున్సిపల్ పాలకులు, అధికారులు దృష్టికి సమస్య తీసుకెళ్ళినా పట్టించుకోలేదన్నారు. ఇది ఇలా ఉండగా ప్రతిరోజు కుళాయిల్లో వస్తున్న తాగునీరు, మురుగునీటితో కలిసి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. న్ ఆ నీటిని తాగుతున్న తాము రోగాలు బారిన పడుతున్నామన్నారు. రహదారి సదుపాయం లేక ఏమాత్రం వర్షం పడిన వీధుల్లో నీరు నిలబడుతోందన్నారు. మెయిన్ రోడ్డు నుండి కాలనీ లోకి రాకపోకలు సాగించే సమయంలో రహదారి బాగాలేక వాహన సోధకులు, పాదచారులు జారి పడటం జరుగుతుందన్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత వర్గాలకు తెలియజేసినా పట్టించుకోలేదన్నారు. మాజీ చైర్ పర్సన్, తెలుగుదేశం నాయకురాలు ద్వారపూడి శ్రీదేవి ఈ వార్డుకు ప్రాతినిథ్యం వహిస్తున్నారన్నారు. ఆమె గతంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉండేటప్పుడు తమ వార్డును పట్టించుకోలేదని, అప్పటినుండి ఆ సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. ప్రస్తుతం మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి 14 వ వార్డులో ఉన్న మారుతి నగర్ తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ది కావడంతో అభివృద్ధి పనులు చేపట్టడం లేదని ఆరోపించారు. ఈ విషయమై జనసేన పార్టీ నాయకులు వద్ద ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ టిడిపి, వైసిపి పార్టీలకు ప్రజా సమస్యలు పట్టవన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేసి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రజల పక్షాన నిలబడతామని పోరాడుతామని ఆ కాలనీవాసులకు జనసేన పార్టీ నాయకులు హామీ ఇచ్చారు.

## 31వ తేదీలోపు రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలి

ఈ ఏడాది పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్ర ప్రభుత్వం అందజేసే రూ.2వేల చొప్పున ఏటా రూ.6వేలు జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలి. ఈ నెల 31వ తేదీలోపు ఈ-కేవైసీ చేయించుకోకపోతే పథకం లబ్ధిని కోల్పోయే ప్రమాదం ఉంది.

**ఈ-కేవైసీ, కేవైసీ రెండూ వేర్వేరు..**

ఈ-కేవైసీ, కేవైసీ (నో యువర్ కస్టమర్) రెండు విధానాలు వేర్వేరు. ఓటీపీ ఆధారంగా చేసే విధానాన్ని ఈ-కేవైసీ అంటారు. ఆధార్ రిజిస్టర్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీతో ఈ-కేవైసీని పూర్తి చేస్తారు. అలాగే కేవైసీని డాక్యుమెంట్ల ఆధారంగా పూర్తి చేస్తారు. ఇంతకు మునుపు కేవైసీ చేయించిన పీఎం కిసాన్ లబ్ధిదారులు మళ్లీ ఈ-కేవైసీ చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు మనీ ల్యాండరింగ్, ఫేక్ అకౌంట్లను అరికట్టేందుకు ఈ-కేవైసీ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ విధానం వల్ల అనర్హులకు సంక్షేమ పథకాలు నిలిచిపోతాయి. దీంతో ప్రజాధనం ఆదా అవుతోంది.

**స్మార్ట్ ఫోన్ ఉంటే ఇంట్లోనే ఇలా...**

స్మార్ట్‌ఫోన్ ఉంటే ఇంట్లోనే ఈ-కేవైసీని అప్‌డేట్ చేసుకోవచ్చు. ముందుగా www.pmkisan.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఆధార్ నంబర్ నమోదు చేసుకోవాలి. అప్పుడు ఆధార్‌కార్డుకు లింకై ఉన్న మొబైల్ ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఎంటర్ చేయగానే గెట్ పీఎం కిసాన్ ఓటీపీ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. మళ్లీ ఫోన్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ చేస్తే ఈ-కేవైసీ అప్‌డేట్ అవుతుంది.

**కస్టమర్ సర్వీస్ సెంటర్లలో...**

జిల్లాలోని దాదాపు అన్ని మండల కేంద్రాల్లో ఉన్న కస్టమర్ సర్వీస్ సెంటర్లలో (సీఎస్‌సీ) రైతుల సౌకర్యార్థం ఈ-కేవైసీ చేస్తున్నారు. ఆన్‌లైన్ కేంద్రాలు, మీసేవ కేంద్రాల్లోనూ ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. ఈ నెల 31 లోపు రైతులు ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలి. లేకపోతే ఈ పథకం వర్తించదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలుమార్లు ఈ-కేవైసీ నమోదుకు గడువు పొడగిస్తూ వచ్చింది. ఇదే చివరి అవకాశం కావడంతో రైతులను జిల్లా వ్యవసాయశాఖ అధికారులు చైతన్య పరుస్తున్నారు.

**అవకాశం జారవిడుచుకోవద్దు..**

పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద రూ.2 వేలు చొప్పున ఏటా మూడు విడతల్లో రూ.6 వేలు లబ్ధి చేకూరుతుంది. అర్హత ఉన్న ప్రతి రైతూ ఆధార్, దానికి అనుసంధానమైన ఫోన్ నెంబరు, అలాగే ఓటీపీ నెంబరు ఆధారంగా అథెంటిఫికేషన్ చేసుకోవాలి. రైతులు ఈ విషయాన్ని గమనించి సాధ్యమైనంత తొందరగా ఈకేవైసీ చేయించుకోవాలి. ఇదే చివరి అవకాశం.. జారవిడుచుకోవద్దు.

**- వై. ఆనంద కుమారి, డీఏఓ**

## రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై పార్లమెంట్‌లో ఎంవీవీ ప్రశ్నలు

పార్లమెంట్ లో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ గ్రామీణ స్థానిక సంస్థల నిధులకు సంబంధించి వేసిన పలు ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు.

ప్రశ్నలు:-

(ఎ) 14వ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు మొత్తం రూ. 8654.09 కోట్లు కేటాయించారు.. ప్రభుత్వానికి తెలిస్తే వాటి వివరములు తెలియపరచండి.

(బి) అది నిజమైతే... కేవలం రూ. 8124.13 కోట్లు మాత్రమే వాస్తవంగా విడుదలయ్యాయి...అలా అయితే, దాని వివరాలు తెలియ పర్చండి.

( నిర్మలా సీతారామన్) వారి సమాధానం:

(ఎ) మరియు (బి) ప్రశ్నకు : అవును సర్.

ఇంటర్-ఎలియా ద్వారా 14వ ఫైనాన్స్ కమీషన్ అన్ని రాష్ట్రాల్లోని గ్రామ పంచాయతీలకు రూరల్ స్థానిక సంస్థలు (RLBలు) గ్రాంట్ల సిఫార్సు చేసింది. ఇందులో భాగంగా, ఆంధ్రప్రదేశ్ కోసం 2015-16 నుండి 2019-20 వరకు అవార్డు వ్యవదిలో FC-XIV ద్వారా మొత్తం RLB గ్రాంట్ రూ. 8,653.69 కోట్లు సిఫార్సు చేసింది. ఇందులో రూ. 8,124.40 కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది.

ప్రశ్న: (సి) ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖల కు సంబంధిత నిధులు విడుదల కాకపోవడం వాస్తవమా? కాబట్టి, ఈ మీరిన మొత్తాన్ని చెల్లించవచ్చా?

(నిర్మలా సీతారామన్) వారి సమాధానం:

లేదు,

ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు చేసిన గ్రాంట్లను నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రమే విడుదల చేస్తుంది. గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖకు నిధులు విడుదల చేయదు.

ప్రశ్న: (డి)అలా అయితే, పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఏ సమయంలో క్లియర్ అయ్యే అవకాశం ఉంది?

(నిర్మలా సీతారామన్) వారి సమాధానం:

FC-XIV, రెండు భాగాలలో RLBల కు నిధుల మంజూరును సిఫార్సు చేసింది. అవి (ఎ) ప్రాథమిక గ్రాంట్ మరియు (బి) పనితీరు గ్రాంట్.

రాష్ట్ర ప్రభుత్వాలుకి ఈ గ్రాంట్లు విడుదల చేయడానికి అర్హత షరతులు కూడా FC-XIVచే సూచించబడ్డాయి. RLBలులో ఈ షరతులను నోడల్ మంత్రిత్వ శాఖ అంటే పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేయడం మరియు పర్యవేక్షించడం జరుగుతుంది.

నోడల్ మంత్రిత్వ శాఖ నుండి వచ్చిన సిఫార్సుల ఆధారంగా మరియు అవార్డు వ్యవధిలో నిర్దేశించిన షరతులకు అనుగుణం గా, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి 2015-16 నుండి 2019-20 వరకు ఐదు సంవత్సరాల అవార్డు వ్యవధిలో విడుదల చేయవలసిన ప్రాథమిక నిధులు విడుదల చేశారు

2016-17 మరియు 2017-18 సంవత్సరాలకు పనితీరు గ్రాంట్లు కూడా అర్హతగల గ్రామాలు పంచాయతీలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేయబడింది. అయితే, 2018-19 మరియు 2019-20 సంవత్సరాలకు పనితీరు గ్రాంట్లు

నిర్ణీత షరతులు నెరవేర్చకపోవడంతో సంబంధిత అవార్డు సంవత్సరాలలో రాష్ట్రానికి విడుదల చేయలేదు. మరియు, FC-XIV, 2015-16 కోసం పనితీరు నిధులు మంజూరు సిఫార్సులు ఏ రాష్ట్రానికి చేయలేదు.

FC-XIV అవార్డు వ్యవధి 31-3-2020తో ముగిసింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి చెల్లించడానికి బ్యాలెన్స్ గ్రాంట్ లేదు. 1 ఏప్రిల్, 2020 నుండి, 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన నిధులు స్థానిక సంస్థల కోసం ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని రాష్ట్రాలకు విడుదల చేయబడుతోంది.

## పంచభూతాలే జీవనాధారాలు

మన భారతీయులు పంచభూతాల్ని చాలా చులకనగా చూస్తారు.అవే మన జీవనాధారాలని తెలిసి కూడా అపవిత్రం చేస్తున్నారు.ముఖ్యంగా నదుల్ని ,చేరువుల్ని. చెత్త మూట కట్టి పారే నదుల్లో పారేస్తున్నారు. చదువుకున్న దరిద్రులు కూడా.స్మశాన ఘాట్లు పేరుతో చివరికి గంగజలాలు కూడా నాశనం చేస్తున్నారు.పట్టణ కచరా నదుల్లో కచేరీలు చేస్తున్నాయి.పైవాడి పూసిన నీరు కిందవాడు అపోశన పడుతున్నాడు. వీడి చెత్త ఎదుటి వాడింట్లో. అందరి చెత్త పాడుబెట్టబడిన బడిలోనో, గుడిలోనో వేస్తూ, చూస్తూ, watsapలతో జీవితాలు గడిపేస్తున్నారు. చూసికూడా గడమాయించరు. వాడు ఓటయ్యాడనో, తెల్లారి ఆ దరిద్రపుమొహం చూడాలనో. అంతేగాని ప్రకృతి నాశనానికి అందరం బాధ్యులమే అని తెలుసుకోవట్లేదు. హుస్సేన్ సాగర్లో లక్షల టన్నుల painted గణేషుల నిమర్జనం చేస్తూ ,పిచ్చి ఆనందం పొందటం. paint వల్ల cancer వచ్చినా బాధలేదు.ట్రాక్టర్లు చెరువుల్లో కడగడం, వాడిన ఇంజిన్ ఆయిల్ నదుల్లో చెరువుల్లో పారేయడం, చూస్తూ మనకెందుకులే అని బతికేయడం.ముఖ్యంగా టైం ఉన్న రిటైర్డ్ పెద్దలే వాతావరణ కాలుష్యాన్ని ఆపగలరు.దానికి బదులు వారి శారీరిక సౌకర్యానికే ప్రాధాన్యత ఇచ్చుకుంటూ ,పుచ్చుకుంటూ ,అవసరంలేని వైద్య పరీక్షలు చేయించుకుంటూ కాలక్షేపం చేస్తారు.ఇంకా దేముడేదో వరాలివ్వాలని ప్రదక్షిణాలు చెయ్యడం ,చివరికి గుళ్ళల్లో కూడా పిల్లలతో పోటీ పడుతూ .చెట్లు కొట్టేవాడేగానీ పెట్టేవాడు, పెట్టించేవాడు కనపడడు.

శుభాశుభకార్యాలకి అక్కరలేని బట్టలు కొనడం ,పెట్టడం ,వాటిని ఇంకో కొట్లో అమ్మేయడం ,డబ్బు వృధాచేస్తారే గాని ,ఆ సమయంలో మొక్కలు కొని పంచరు. రాజకీయ నాయకులయితే నదిని తవ్వించడం ,బిల్ చేసుకోవడం ,గట్టు తాలూకు మట్టిని అమ్మి మళ్లీ డబ్బు చేసుకోవడం.ఇలా స్మశాన బూడిద కూడా అమ్మేసుకునే బాపతు.అంతేగాని గట్లమీద చింత ,మామిడి ,సపోటా, జామ ,లాటి చెట్లు నాటరు, నాటించరు.

ప్రతి పండుగకు ,పెళ్లిళ్లకు బట్టలు బదులు మంచి మొక్క కానుకగా ఇవ్వండి.1.6 Billions వల్ల ఏడాదిలో trillion చెట్లు మొలుస్తాయి.

## సివిల్ ఇంజనీరింగ్ బిఓఎస్ చైర్మన్‌గా జి.వి రామారావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం బోర్డ్ ఆఫ్‌స్టడీస్ చైర్మన్‌గా ఆచార్య జి.వి రామారావు నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య సి.ఎస్.వి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ వారి శతజయంతి ఉత్సవ సభలో

ఇది రాచకొండ స్మరణలో విశాఖ పులకిస్తున్న సమయం అసలే అసమానధీరుడు, అనితరసాధ్యడు తనకే సాధ్యమైన శైలీ విన్యాసంతో ఉత్తరాంధ్ర మాండలీకాన్ని అజరామరంచేసిన వాడు, తన తర్వాత ఎవరు రచనలు చేసినా తన ప్రభావ మహాకెరటం ఉధృతి నుంచి తప్పించు కోలేనంతగా మాయచేసిన సముద్రమంతవాడు , మన రాచకొండ వారు. ఇది ఆయన శతజయంతి ఉత్సవ సమయం. ఈరోజు జరిగిన సాహిత్య అకాడమీ మిత్రసాహితిల రావిశాస్త్రి జయంతి ఉత్సవం ప్రారంభ సమావేశం నుంచి తుదివరకూ చదవండి.

ప్రారంభ సమావేశం శివారెడ్డి అధ్యక్షులుగా మొదలైంది ఉదయం పదిగంటలకు .విశాఖ వర్మ గా అందరికీ తెలిసిన ప్రసాదవర్మ పరిచయ వాక్యాల్లో రావిశాస్త్రి పాత్రల స్వభావం , బడుగు జీవి దుస్థితి వర్ణన పాఠకులను అపాదమస్తకం పులకింపజేస్తుందనీ సమాజ వాస్తవికతను అత్యద్భుతంగా కళ్ళముందు ఉంచుతుందనీ , ఎనభై యేళ్ళ పైగా మన సమాజ చరిత్ర మరోసారి పరిశీలన చేసుకుంటూ మళ్ళీ ఓసారి ఆ సాహిత్యం ఆస్వాదన చేసుకునే సమయం వచ్చిందన్నారు , ఓ సుందర ప్రకృతి దృశ్యం లో లీనమైతే తనవూ మనసూ ఎలా వుంటుందో అలా వుంటుంది ఆయన సాహిత్యం అన్నారు . ఆయన వాక్యాలు మీ శరీరాన్ని హృదయాన్ని ఒక్షణం కదిలించి గగుర్పాటుకు గురిచేస్తాయన్నారు, మస్తిష్కంలో విద్యుత్ పుట్టించగల మేధస్సు ఆయన సొంతమని అభిప్రాయపడ్డారు. . ఉత్తేజం, వ్యంగ్యం , జాలి కరుణ భయానకం ఇలా అన్ని భావాలనూ ఒకేసారి కలిగించే అత్యంత ఉత్తమ సాహిత్యం రావిశాస్త్రి గారిదని చెప్పారు . . శ్రీ శ్రీ చెప్పిన రసన భావాన్ని ఆయన అందించారని చెప్పారు , అయితే ఎన్ని ఆయనకు విశేషణాలు వున్నా ఛాత్రి బాబు పదమే ఆయనకిష్టం అట.

ఆ పిలుపు కి ఆయన బాగా సంతోషించేవారని వివినమూర్తి చెప్పారు , ఫౌరహక్కులు భంగం కలిగినప్పుడు , జైలు జీవితం అయినా ఆహ్వానించారు గాని వెనుకంజ వేయలేదని వక్తలు తెలిపారు. ఆయన రచనలు తెలుగు సమాజం 1950 నుంచి 1980 వరకూ ఓ దర్పణంగా భావించవచ్చని తెలిపారు.

చందు సుబ్బారావు రావిశాస్త్రి వచన శ్రీశ్రీ అన్నారు , నిష్పక్షపాతంగా అత్యంత నిజాయితీగా రచనలు చేసారని , i have nothing but contempt of the court అనే మాట భార్యాభర్తల కేసులో భర్త కొట్టిన దెబ్బలకు సాక్ష్యం లేదని కోర్టు అభిప్రాయపడినప్పుడు చెప్పినదన్నారు , తోటి అడ్వకేట్ రచయిత రామకోటి చర్యలపై అసూయాంధకారం లాంటి అందమైన సాహిత్య సెటైర్ వేసి సున్నితంగా చెప్పేవారనీ తెలిపారు.

వివినమూర్తి గారు మాట్లాడుతూ రావిశాస్త్రి రచనల్లో ఉపమానాలు , రాసిన శైలి గురించి తెలిపారు , , రచన ఒకెత్తు వ్యక్తిత్వం ఒకెత్తు , ఆయన కేసులన్నీ పేదవారివే ఫీజుల తక్కువ లేదా అసలుండవు , అటువంటి వ్యక్తి అరుదైన వారనీ .ఆయనపై రచనాసాగరం సంకలనం చాల పెద్ద కృషి అనీ , 1935 september first story వచ్చిందనీ . వినోదిని పత్రికలో పదమూడేళ్ళ వయసులో అనీ చెప్పారు , వినోదిని వారు ఇంతకన్నా చెత్తకథలే వేస్తున్నారు కదా నాదెందుకు వెయ్యరు అని . ఆ వయసులో అనుకోవటం , అబిసీనియా గురించి కథనాలు, ఆ వయసులోనే సేకరించి డైరీలో వ్రాయటం జరిగింది అని తెలియజేసారు. ఇన్కంటాక్స్ ఆఫీసర్ పనిపిల్లపై కథ , ఎంన్ ఎమ్ రాయ్, గాంధీ ల గురించి డైరీలో వ్రాసే వారట , . పేదలంతా పేదల పక్షాన ఉండరనీ . ఉంటే ఇంత పేదరికం వుండదనీ , .దెయ్యాలుకు ద్వేషాల్లేవు అనే కథ గురించి చెప్పారు, హిందూముస్లిం లు చచ్చాక స్వర్గంలో కౌగలించుకోవటం. చాల చిన్న వయసులోనే ఈ కథలు వ్రాసి తన విశ్వమానవ భావనకు పునాది వేసారని చెప్పారు ,.ఆయనలో సంశయాత్మక కథలుండవు చెప్పాల్సింది సూటిగా వుంటుంది. మనిషిగా ఎవరికోసం నిలబడ్డావ్ అనేది ముఖ్యం అంతే అని తెలిపారు ,

ఇల్లు, రత్తాలు రాంబాబు రచనలు గురించి ప్రశ్నలు వస్తే ఏ రచయిత తన రచనను భుజానవేసుకోరు అన్నారనీ తెలిపారు. తాను లౌకిక ప్రయోజనం కోసం రచన చేయలేదనీ సామాజిక ప్రయోజనం కోసం మాత్రమే రాసాననీ చెప్పారన్నారు.

వివినమూర్తి రావిశాస్త్రి బాల్యం పైనే ఎక్కువ దృష్టి పెట్టి పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు ,

రావిశాస్త్రి కుమారుడు ఉమాకుమారశాస్త్రి మాట్లాడుతూ ఓ సంఘటన చెప్పారు , హైదరాబాద్ ప్రయాణం సమయంలో స్టేషన్ లో శ్రీనివాస్ శాస్త్రి అనే మరో లాయర్ కలిస్తే మాట్లాడుతున్నారు ఇంతలో ఆయనకు ఒకడు నమస్కారం పెట్టాడు , వాడిని పిలిచి ఒరే నువ్వు ఆ కంపార్ట్ మెంట్ ఎక్కవద్దనిచెప్పారు , ఎందుకంటే వాడు ఆయనకు తెలిసిన ఓ జేబుదొంగ , రావిశాస్త్రి గారికి

ఇ పాజిటివ్ బ్లడ్ గ్రుప్ , ఆ గ్రూప్ రక్తం ఎవరతో అయినా పంచుకోవచ్చుట , అలాగే నిత్య జీవితంలో అన్నింటా తనను తాను పంచుకునే వ్యక్తి అని ఉమ గారు తెలిపారు, . ఆర్కే ఆసుపత్రికి యజమాని కృష్ణమూర్తి గారే చివరిఘడియల్లో వున్నారట .

టీ బ్రేక్ 11:45.

రెండవ సభ బీ పరిచయం వాసిరెడ్డి నవీన్ , అట్టాడ అప్పలనాయుడు, ప్రతిమ.

ఎల్ ఆర్ స్వామి ఈ సభకు అధ్యక్షులు , నలభై నాలుగు పుస్తకాలు మలయాళం నుంచి తెలుగు లోకీ అనువాదం చేసారని వాసిరెడ్డి నవీన్ తెలిపారు , నాలుగు తెలుగు పుస్తకాలు మళయాళంలోకి అనువదించిన ఏకైక రచయిత స్వామి గారు. రావిశాస్త్రి ఒ పెద్ద అల లాంటి వారని స్వామి అన్నారు , , రష్యన్ చైనా భాషల్లో ఇల్లు నవల అనువాదం కావటం సంతోషమని చెప్పారు, .రావిశాస్త్రి కి నవలే సముచితమైన ప్రక్రియ అనీ , ఆయనను ఆవిష్కరించేది అదొక్కటే అన్నారు , సొమ్ములుపోనాయండి గొప్ప నవల అనీ భాష భావం నడిపిన విధానంలో. ,, అల్పజీవి A revolution of thought అన్నారు.

ప్రజాసాహితి వారి ముద్రణ రావిశాస్త్రి శతజయంతి సంచిక ఆవిష్కరించారు.

అట్టాడ అప్పలనాయుడు బీ రావిశాస్త్రి అంటే ఓ మహాసముద్రం అనీ తన ఉపన్యాసం లో ఎక్కడ తేలుతానో అని అన్నారు , తనకు పెద్ద నవల ఇచ్చారనీ మొత్తం మూడు నవలలు పై మాట్లాడారు.

కలలో గురువుకి ప్రశ్న లు సంధించారు ఆయన కూడా అదే ధోరణిలో సమాధానం ఇచ్చినట్లు ఓ కల్పిత రూపంలో ఉపన్యాసం చెప్పారు. 1950 60 లనాటి విశాఖ జీవనం , ఆ పాత్రలు వర్ణనలు అప్పటి ధరలూ కొత్త రాజకీయులు చిల్లర కేసుల పోలీసులు. సిమిలీలు సూక్తులు ఇవన్నీ ప్రతిఒక్కరు మరోసారి చదవాలని చెప్పారు, , అప్పులందరూ చేస్తారు త్యాగాలు కొందరే చేస్తారు అన్నారు.

రత్తాలు రాంబాబు , నాలుగు భాగాల ముగింపు లేని నవల పై వివరంగా మాట్లాడారు, రత్తాలు వేసే ప్రశ్నలు , డభై లలో స్టూడెంట్స్ పోలీసులు లాయర్లు వారి గుమస్తాలు. Proletarian goddess రత్తాలు. అని చెప్పారు, . ఏవూరు మాస్టారు అనే ప్రశ్నలకు శీకాకుళం అనే సమాధానంలో దాగివున్న ఉపమానాలు గొప్పది. అన్నారు.

ప్రతిమ నెల్లూరు నుంచి వచ్చారు తన ఉపన్యాసంలో : విశాఖ జనం ముందు రావిశాస్త్రి గురించి మాట్లాడటం సాహసం అన్నారు. తనకిది ప్రియమైన సందర్భం అన్నారు. . వర్గశత్రువుల సంఘర్షణ సులభమైన శైలిలో చెప్పిన రచయిత మన రావిశాస్త్రి అన్నారు.

అల్పజీవిలో సుబ్బయ్య పాత్ర వివరించారు,

సొమ్ములపోనాయండి నవల ఓ ప్రవాహంలో పోతుంది మీరు అందులో లీనమై పోతారు.బోడయ్య దంపతులు ఓ హ్యూమన్ డాక్యుమెంటరీ.అనీ తెలిపారు.

ఇల్లు నవలలో చిట్టమ్మ పై అసభ్య పదజాలం ఆ యా వ్యక్తులు భాషా సంస్కారం జీవన నేపథ్యమే అని అభిప్రాయ పడ్డారు. తుదిశ్వాస వరకూ రావిశాస్త్రికి విశాఖ తో అనుబంధం కొనసాగటం ప్రత్యేకంగా చెప్పారు.

మూడో సభ వృద్ధుల కళ్యాణ రామారావు అధ్యక్షులు. రావిశాస్త్రి గారి ఉపదేశంలో నేర్చుకో కూడనివి కూడా వుంటాయని చెప్పారు..

మూడు నచ్చిన కధలు చెప్పమంటే జరీఅంచు తెల్లచీర , వెల్లువలు , ఆఖరి దశ , సృష్టిలో , చెప్పారట.

వృద్ధులు వారి కి మాయ కథ ఇష్టపడ్డారు. , దాన్ని బేస్ చేసుకుని ముత్యాలమ్మ పాత్రతో 80 ఎపిసోడ్స్ ఫేస్బుక్ లో కంటిన్యూ చేసారు వృద్ధుల వారు. న్యాయం కథపైనా మాట్లాడారు.

చింతకింది శ్రీనివాస్ బీ రావిశాస్త్రి రచనలను కంఠతా పట్టి అలవోకగా చెబుతూ సభను ఉర్రూతలూగించారు , ఆయన శైలిని ఇంతవరకూ ఎక్కడ ఎవరూ పూర్తిగా అనుకరించలేదనీ అది సాధ్యం కాదన్నారు, తనతో సహా ఎవరికీ అది సాద్యమైన అంశం కాదన్నారు.ఆయనదొక గొప్ప పథం అని చెప్పారు, రావిశాస్త్రి పై ఉపన్యాసాలు తప్పు అదొక సముద్రం , రోజా చదవాలి ఉదయం నుంచి రాత్రి వరకూ అంతే అన్నారు.

కళ్యాణరామారావు బీ ఓ కోర్టు లో రావిశాస్త్రి తో పని వుండి వచ్చిన మహిళా వర్ణన అనుభవం చెప్పారు. తన కుమార్తె జడ్జి అయ్యాక రావిశాస్త్రి ని చదవమన్నాను అని వృద్ధుల తెలిపారు.

**వాసిరెడ్డి నవీన్** : రాజ్యంలో అభద్రత తో ఓ రాజ్యాంగం ఏర్పాట్లు. వాడిని వాడు కాపాడుకోటానికి మాత్రమే.అనే విషయం వివరించారు.

న్యాయం ,, రాజ్యం స్వభావం లోతుగా పట్టుకున్న ఏకైక రచయిత రావిశాస్త్రి అని చెప్పారు . ఇక్కడ ఓ అంశం పంచుకొంటూ

ఏడొందాల కథలు వ్రాసిన ఓ రచయిత గురించి కాళీపట్నం రామారావు అయ్యో ఒక్కటీ తనకు తెలీదే అన్నారట ,. రావిశాస్త్రి రచనలు 1962 కి ముందు తర్వాత గా విభజించాలి అని నవీన్ చెప్పారు.

ఆ తర్వాత కథలు 1968 ఆరు సారా కథలు ప్రపంచ సాహిత్యం లో గొప్ప కథలు. అన్నారు. వాటిని

మళ్లీ చదవండి మన కర్తవ్యం బోధపడుతుంది.

**దీర్ఘాసి విజయభాస్కర్:** నిజం విషాదం తిరస్కృతి నాటకాలు పై వాఖ్యానం. నాటకం వ్రాసి ఏసి చెడిపోతారు గాని చూసి చెడిపోరు అన్నారు .పరిష్కారంగాని ఓ ముగింపు గాని లేకుండా ఏ నాటకం ఉండదు. ఏసేవాడు రాసేవారు వున్నా చూసేవారు లేరని తెలిపారు.

కళింగాంధ్ర మాండలికం , విశాఖ కు సముద్రం లేకపోతే ఎంత రసహీనమో సాహిత్యానికి రావిశాస్త్రి లేకపోతే అంత నష్టం.రావిశాస్త్రి బూడిదలో కలిసిన గాలిలో కలిసిన చివరివరకు కమ్యూనిస్టు గా వున్నారని తెలిపారు.

జి ఎస్ చలం రావిశాస్త్రి రచనలో కవిత్వం. ఉదయం , జరీఅంచు తెల్లచీర , వెన్నెల ఇవన్నీ కవిత్వమే రావిశాస్త్రీయంలో ముందుమాట గొప్పది. సైకిల్ కోసం అల్లరి చేస్తుంటే రెండు దెబ్బలేసి అమ్మ చెప్పిన మాట నాయనా మనం పేదవాళ్ళంరా .అని, జీవితం చివరివరకు అదే పాటించాడు. పేదలపక్షం మాత్రమే వహించారు.

**ముగింపు సమావేశం :** డాక్టర్ రఘురామారావు భావితరాలకు రావిశాస్త్రి సాహిత్యం అందజేసే బాధ్యత సాహిత్య అకాడమీ తీసుకోవాలన్నారు. తమ ముప్పై ఒకటో తేదీన జయంతి సభకు ఇదొక కర్టన్ రైజర్ గా భావిస్తున్నాం. భారత అత్యున్నత న్యాయమూర్తి ఎన్ . వెంకటరమణ హాజరు. తెలుగు లో మాట్లాడటం చద్దన్నం తిన్న ఫీలింగ్.

1968లో రఘురామారావు ఎంబీబీఎస్ రావిశాస్త్రి గారి పక్క ఇల్లు ఇద్దరూ ఉదయం పలకరింపు ఆటోగ్రాఫ్ అడగటానికి భయం. తర్వాత ఎమెర్జెన్సీ కాలంలో కలయిక , కల్లుపాకలు కొబ్బరితోట ప్రాంతంలో జనం భాషపై చర్చ .ఇల్లు నవలపై కొన్ని పాత్రలు నొప్పించాయా అని రావిశాస్త్రి మృదువుగా చెప్పారు.

డాక్టర్ వి. కృష్ణమూర్తి ఆర్కే హాస్పిటల్. గుంటూరు జిల్లాలో కాలేజ్ రోజుల్లో రావిశాస్త్రి పుస్తకాలు పరిచయం చిన్న చిన్న పదాలతో ఇంతబాగా వ్రాస్తారా. సారా కథలు చదివాక మేధోవిస్ఫోటనం జరిగింది ,పల్స్ రేటు పెరుగుతుంది , గొప్ప రచన చదివినప్పుడు ఓ కొత్త మనిషి పరిచయం అయిన ఫీలింగ్. కానీ రావిశాస్త్రి ఒక కుదుపు ఒక ఆలోచన ఒరవడిని ఇస్తాడు. ఆయనకు తన రచనపై మాట్లాడటం అస్సలు ఇష్టం వుండేది కాదు , వృత్తిని సాహిత్యం గురించి కాకుండా ఇతర విషయంలో..., యద్దనపూడి నవలలు బాగా పోతున్న సమయంలో రావిశాస్త్రి తనకు ఓ హీరోవర్షిప్ ఏర్పరచుకున్న ఏకైక రచయిత. వారి రచనలు కంఠతా పట్టిన వారు ఎంతోమంది. అన్ని వర్గాలు ప్రభావితం అయ్యే రచనలు .వైద్యులు లాయర్లు పోలీసులు ఆయన రచనలు చదివి ఎంతో మానసిక పరివర్తన చెందారు. కొత్త తరం తప్పక చదవాల్సిన రచనలు ఆయన చేసారు , ప్రబుద్ధులు బుద్ధులు కావటానికి ఆయన రచనలు అందించారు. సమాజం మీద తీవ్ర ప్రభావం చూపిన సాహిత్యం ఆయనది..రష్యాలో చైనాలో అనువాదం చేసిన ఉపయోగంలేదు మన పిల్లలే చదవనప్పుడు అక్కడ మాత్రం ఎందుకు చదువుతారు. అన్నారు.

మిత్రసాహితి తరపున ప్రసాద వర్మ బీ పిరికివాడి దగ్గర ఏ సుగుణం వుండదు , ధైర్యవంతులే జీవితాన్ని కొత్త గా దర్శించి ముందుకు తీసుకెళతారని రావిశాస్త్రి గారి అభిప్రాయం. వివినమూర్తి రావిశాస్త్రి రచనా సాగరం సేకరించి ముద్రించే ప్రక్రియ కు సహాయపడిన వారు. చందు సంవత్సరం ముందే సభకు అంగీకారాన్ని తెలిపి సాహిత్య అకాడమీ కి లెటర్ వ్రాసారట , సభకు హాజరై దాదాపు ఎనిమిది గంటల పైగా ఇంతమంది జనం రావటం రావిశాస్త్రి అంటే విశాఖ వాసులకు ఉన్న ప్రత్యేక అభిమానాన్ని తెలియజేస్తోంది అని వర్మ ధన్యవాదాలు తెలిపారు.

**(ఒక సీనియర్ జర్నలిస్ట్ సాహితీ అనుభూతి)**

# అమెజాన్.ఇన్‌పై మాన్సూన్ స్టోర్‌లో డీల్స్ కురుస్తున్నాయి

నేషనల్, (విశాఖ సమాచారమ్): అమెజాన్.ఇన్‌పై ద మాన్సూన్ స్టోర్ తో వానాకాలానికి సిద్ధం అవ్వండి. వర్షాకాలానికి అవసరమైన రెయిన్‌కోట్లు, ప్రొటెక్టర్లు, గృహసంరక్షణ మరియు పెస్ట్ కంట్రోల్, ఎమర్జన్సీ లైట్లు, వాటర్‌ప్రూఫ్ బ్యూటీ మరియు గ్రూమింగ్ ఉత్పత్తులు, ఆరోగ్యం మరియు హైజీన్ సంపూరకాలు, హోమ్ మరియు కిచెన్ ఉపకరణాలు, ఇంకా మరెన్నో వస్తువుల పై కస్టమర్లు బోలెడన్ని ఉత్కంఠభరితైన ఆఫర్లు మరియు డీల్సును కస్టమర్లు పొందగలుగుతారు. స్టోర్ సెప్టెంబర్ 30, 2022 వరకు లైవ్‌గా ఉంటుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా క్రెడిట్ కార్డ్/క్రెడిట్ ఇఎంఐ మరియు సిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/క్రెడిట్ ఇఎంఐని 2022 జూలై 25 నుండి 29వ తేదీ మధ్య ఉపయోగించడం ద్వారా కస్టమర్‌లు అదనంగా 10% ఆదా చేసుకోవచ్చు.

కస్టమర్లు వానాకాలాన్ని ఆనందంగా ఆస్వాదించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, అమెరికన్ టూరిస్టర్, మార్క్స్ అండ్ స్పెన్సర్, హార్పా, స్పార్క్స్, లిబర్టీ, పానసోనిక్, లాయిడ్, ఇంకా మరెన్నో అగ్రశ్రేణి బ్రాండ్ల నుండి ఉత్కంఠభరితమైన డీల్స్ మరియు ఆఫర్లను కస్టమర్లు ఆశించవచ్చు. అంతే కాక కస్టమర్లు వానాకాలానికి అవసరమైన సామాగ్రులను ప్రోగుచేసుకోగలుగుతారు. వివిధ రకాల విభాగాలలో వాటర్ రెసిస్టెంట్ బ్యాగులు, వాటర్ ప్రూఫ్ గాజెట్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఫిట్‌నెస్ ఉపకరణాలు, వాషింగ్ మెషీన్లు, ప్రయాణపు లగేజ్ మరియు యాక్సెసరీలు, మొదలైన వాటి పై గొప్ప ఆఫర్లు పొందగలరు.

తమ అమెజానా షాపింగ్ యాప్ (యాండ్రాయిడ్ మాత్రమే) పై వాయిస్ ఫీచర్‌ను ఉపయోగించి కస్టమర్లు మాన్సూన స్టోర్ పై డీల్సును కనుగొనగలుగుతారు. తమ అమెజాన్ యాప్ యొక్క దిగువ కుడి భాగంలో ఉన్న అలెక్సా బటన్‌ను తట్టి, "అలెక్సా, గో టూ మాన్సూన్ స్టోర్" అని చెబితే చాలు, వారు ఆటోమేటిక్‌గా కావలసిన గమ్యానికి చేర్చబడతారు.

# అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వైసిపి నాయకులు నివాళులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): దేశం మెచ్చిన గొప్ప వ్యక్తుల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఒకరు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని వై. ఎస్. ఆర్. పి. నాయకులు అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన కలామ్ అత్యున్నత పదవిలోనూ నిరాండబరమైన జీవితాన్ని గడిపారు. 1931లో జన్మించిన కలాం రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చారు. పదవీ కాలం పూర్తయ్యాక ఆయన ఐఐఎం షిల్లాంగ్‌లో అధ్యాపకుడిగా చేరారు. 2015 జూలై 27న మరణించారు . బుధవారంనాడు అబ్దుల్ కలాం గారి 7వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చెప్పిన కొన్ని అద్భుతమైన మాటలను ఒక్కసారి గుర్తు చేసుకుంటు ఆయనకి భీమిలి జీవీఎంసీ 3వ వార్డ్ వై.యస్.ఆర్.సి.పి నాయకులు నివాళులు అర్పించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 3వార్డ్ ఇంచార్జ్ మైలపిల్లి షణ్ముఖరావు, వార్డ్ అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపిల్లి కొండబాబు, కదిరి ఎల్లజి, పిన్నింటి యర్రయ్య రెడ్డి, కొంగ్రు రామసురప్పడు, అనపర్తి.సూర్యప్రకాష్, రాంభుక్త.ప్రభాకర్ నాయుడు, బోనీ సంజీవరావు, బి.నాగరాజు, బి.ప్రతాప్, జి.సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన "ఉజ్వల భారత్ ఉజ్వల భవిష్యత్ " విద్యుత్ మహోత్సవాలు

విజయవాడ, (పీఐబీ): 75 సంవత్సరాల భారత స్వాతంత్ర్య ఉత్సవాల్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉజ్వల భారత్ ఉజ్వల భవిష్యత్ విద్యుత్ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ మహోత్సవాల్లో ఉజ్వల భవిష్యత్ నినాదంతో దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ ప్రగతిపై మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రాబోయే 25 ఏళ్ల కాలంలో దేశ విద్యుత్ రంగ ముఖచిత్రం ఏవిధంగా వుంటుందో తెలిపేలా ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణంలోని యుద్ధ స్మారక స్థూపం నుంచి వేణుగోపాల స్వామి ఆలయం వరకు 150 అడుగుల జాతీయ జెండాతో పట్టణ పౌరులు, విద్యుత్ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ చైర్ పర్సన్ సావు వెంకటమురళీకృష్ణ, రెవిన్యూ డివిజనల్ అధికారి శేషశైలజ, విద్యుత్ మహోత్సవాల జిల్లా నోడల్ అధికారి, ఎన్.టి.పి.సి. సింహాద్రి డిజిఎం ఆనంద్‌బాబు, ఇ.పి.డి.సి.ఎల్. పర్యవేక్షక ఇంజనీర్ నాగేశ్వరరావు, నెహ్రూ యువకేంద్రం అధికారి విక్రమాదిత్య, బొబ్బిలి ఆపరేషన్ సర్కిల్ డి.ఇ. హరి తదితరులు పాల్గొన్నారు. ఈనెల 30న విజయనగరంలో విద్యుత్ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా నోడల్ అధికారి ఆనంద్‌బాబు చెప్పారు.

నంద్యాలలో జరిగిన కార్యక్రమంలో పుర ప్రముఖులు పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశంలోని వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని సమీక్షించుకుంటే విద్యుత్ రంగంలో సాధించిన విజయాలు అమోఘమైనవని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆర్‌ఏఆర్‌ఎస్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ రంగంలో దేశం సాధించిన విజయాలను, ప్రగతిని మననం చేసుకొని, 2047 నాటికి వందేళ్ల కాలంలో సాధించాల్సిన లక్ష్యాలు, ప్రగతిపై చర్చించేందుకు ఉజ్జ్వల భారత్ - ఉజ్జ్వల భవిష్యత్ కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిషా, డిఆర్‌ఓ పుల్లయ్య, పవర్ గ్రిడ్ సీనియర్ మేనేజర్ రమేష్, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ స్వతంత్రం సిద్ధించిన తర్వాత భారతదేశం విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యుత్ రంగం మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తుందని కూడా ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కొన్ని గ్రామాల్లో పూర్తిగా కరెంటు ఉండేది కాదని విద్యుత్ ఉత్పాదకత రంగంలో మెరుగైన ఫలితాలు సాధించడం వల్లే ఈరోజు అన్ని గ్రామాల్లో విద్యుత్ నెలకొందని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం గృహ వినియోగదారులకు 24 గంటల పాటు కరెంటు కోత లేకుండా అందిస్తున్నారన్నారు. విద్యుత్తు లేకపోతే ప్రజా వ్యవస్థ స్తంభించపోతుందని అన్ని రంగాలకు విద్యుత్ అవసరమని ఆయన పేర్కొన్నారు. సోలార్, గ్రీన్ కో రెన్యువల్ ఎనర్జీ లాంటి మరిన్ని ప్రాజెక్టులు రాష్ట్రంలో తీసుకురావడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఉజ్జ్వల భారత్ ఉజ్వల భవిష్యత్ కార్యక్రమాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంధన భద్రత కోసం చేపడుతున్న వివిధ సంస్కరణలు, అమలు చేస్తున్న కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ లేని కాలంలో తాను కూడా లాంతర్ కింద చదువుకున్నానని... 10 నిమిషాలు కరెంటు పోతే ఎన్ని ఇబ్బందులకు గురవుతామో ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. పవర్ గ్రిడ్ వల్ల కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎంతో సాధించామని మరింత అభివృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులు తమ పొలాల్లో మీటర్లు బిగించుకుంటే కరెంటు బిల్లులు అధికంగా వస్తాయన్న అపోహలో నిజం లేదని ఆయన తెలిపారు. రైతులకు, పారిశ్రామికవేత్తలకు, గృహ వినియోగదారులకు విద్యుత్ అధికారులు మంచి సర్వీసులు అందిస్తున్నారని ఆయన తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యుత్ రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు చేపట్టి వినియోగ దారులకు చేరువగా విద్యుత్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో విద్యుత్ పరిస్థితి పోల్చుకుంటే దయనీయంగా ఉండేదని ప్రస్తుతం పవర్ కట్ ను అరికట్టే స్థాయికి వచ్చామంటే విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి స్పష్టమవుతోందన్నారు. 70 వేల కోట్ల బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నెమ్మదిగా బిల్లులు చెల్లించి రైతులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల పట్టణంలో క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

డిఆర్‌ఓ పుల్లయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులైన వారందరికీ సకాలంలో చేరవేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం ద్వారా 98,389 వినియోగదారులకు సంవత్సరానికి రూ .865.82 కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. నూతన వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సంబంధించిన ప్రతి సర్వీసు కనెక్షన్ కోసం ఒక్కొక్క రైతుకు 50 వేల వరకు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. యస్ సి మరియు యస్ టి కాలనీలయందు నివసిస్తున్న యస్ సి మరియు యస్ టి వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు సబ్సిడి ఇవ్వడం జరుగుతుందన్నారు. పవర్ గ్రిడ్ సీనియర్ మేనేజర్ రమేష్, ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ రమణారెడ్డిలు విద్యుత్పాదకరంగంలో సాధించిన ప్రగతిని వివరించారు

అనంతపురం జిల్లా లోని చిన్నంపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపదుర్తి ప్రకాష్ రెడ్డి, జిల్లాపరిషత్ ఛైర్మన్, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రకాశంజిల్లాలోని మార్కాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్న రాంబాబు, ఏపీసీపీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. చిత్తూరులోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ, చిత్తూర్ ఎమ్మెల్యే: ఎ. శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్మన్ జి.శ్రీనివాసులు, చిత్తూరు మేయర్: ఎస్ అముదా తదితరులు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో నిర్వహించిన కార్యక్రమంలో పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం బి. ముత్యాల నాయుడు, గౌరవ విప్ చోడవరం ఎమ్మెల్యే శ్రీ కరణం ధర్మశ్రీ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ పి రవి సుభాష్, ఎన్‌టీపీసీ, ఏపీఈపీడీసీఎల్ పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు గారు, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు, కర్నూలు శాసన సభ్యులు హాఫీజ్ ఖాన్ గారు, విద్యుత్ శాఖ ఎస్ ఈ శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడపలో ఘనంగా ప్రారంభమైన ఉజ్వల్ భారత్ ఉజ్వల్ భవిష్యత్ విద్యుత్ మహోత్సవాలు

విజయవాడ, (పీఐబీ): పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ , దక్షిణ ప్రాంత విద్యుత్ మండలి సంయుక్తంగా కడపలోని ఐ ఎం ఏ హాలు లోఏర్పాటుచేసిన ఉజ్వల్ భారత్ ఉజ్వల్ భవిష్యత్ విద్యుత్ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వారం రోజుల పాటు ఈ నెల 30వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం సభాధ్యక్షులు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రీ ఎస్ మునిశంకరయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగంలో గత 75 సంవత్సరాల నుంచి ప్రజలకు 24 %ఄ% 7 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు అనేక నూతన సంస్కరణలు చేపట్టాయన్నారు.

ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఇవేమ్ ఉత్థాన్ మహాభియాన్ %ఫ్రీఖఋఖవీ% 11 ద్వారా 1,23,180 మంది రైతులకు 56.25 మెగావాట్ల కెపాసిటీతో సోలార్ పంపులను సోలార్ శక్తితో విద్యుదీకరించడం జరిగిందని అదేవిధంగా రైతులు తమ బంజర భూముల్లో ఉన్న సోలార్ ప్లాంట్లలో ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్తు విద్యుత్ రంగ సంస్థలకు విక్రయించేందుకు ఈ పథకం ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని తెలియజేశారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం గ్రామీణ ప్రాంతాలలో ఆధునికతను అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన విద్యుత్ ను అందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు, లైన్లు మరియు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేయడం జరిగిందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ సిస్టం పథకం ద్వారా పట్టణాలలో విద్యుత్ సరఫరా లో నాణ్యత మరియు విశ్వసనీత మెరుగుపరచడానికి అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు, లైన్లు మరియు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలియజేశారు. సౌభాగ్య పథకం ద్వారా దేశంలోని విద్యుత్తు లేని ప్రతి ఇంటిలో వెలుగులు నింపె లక్ష్యంతో ఉచిత మీటర్ కనెక్షన్ తో విద్యుత్ సరఫరా చేయాలని ప్రవేశ పెట్టడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 9 గంటల నిరంతర ఉచిత విద్యుత్తుని, ఎస్సీ ఎస్టీ వారికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ని అలాగే దారిద్ర రేఖకు దిగువున ఉన్న కొన్ని వర్గాల వారికి ఉచిత విద్యుత్ ఇస్తుందని తెలిపారు.

నోడల్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ పవర్ గ్రిడ్, కడప శ్రీ జే.ఆంజనేయులు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలలో ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్తు అందించుటకు కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు. 2014వ సంవత్సరంలో 248,554 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుండగా డిమాండ్ కు తగ్గట్టు ఇప్పుడు నాలుగు లక్షల మెగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. భారతదేశం తమ విద్యుత్ని పక్క దేశాలు కూడా పంపిణీ చేస్తుందని తెలిపారు. లడక్ నుండి కన్యాకుమారి వరకు మరియు కుచ్చు నుండి మయన్మార్ బార్డర్ వరకు దేశంలోని అన్ని ప్రాంతాన్ని కలుపుతూ ఒక లక్ష 63 వేల సికేఎం ట్రాన్స్మిషన్ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా భారత దేశంలోని ఒక మూల నుండి ఇంకొక మూలకు 1,12,000 మెగావాట్ల విద్యుత్తుని పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈరోజు నాటికి దేశంలో 1,63,000 మెగావాట్ల పునరుత్పాదక శక్తి ద్వారా విద్యుత్ని ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓ ఎస్ డి, ఏపీ ఎస్పీడీసీఎల్, తిరుపతి శ్రీ ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యుత్ నష్టాలను తగ్గించి ఆంధ్రప్రదేశ్ లోని విద్యుత్ సంస్థలను బలోపేతం చేసేందుకు 13230 కోట్ల రూపాయలతో పనులు చేసేందుకు శ్రీకారం చుట్టామని ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 6290 కోట్ల రూపాయలు గ్రాంట్ ఇచ్చిందని తెలియజేశారు. విద్యుత్ సంస్థలలో ఆధునిక సాంకేతికత కోసం 4075 కోట్లతో ప్రతిపాదనలు పంపామని తెలియజేశారు. అనంతరం వివిధ విద్యుత్ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు సభాముఖంగా తమ అనుభవాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీయస్. ముని శంకరయ్య పర్యవేక్షక ఇంజనీర్ కడప, జె. ఆంజనేయులు జనరల్ మేనేజర్ పవర్ గ్రిడ్ కడప, శ్రీ ఎస్ శ్రీనివాసులు ఓఎస్డి ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి, శ్రీ బి జనార్ధన్ రావు డిప్యూటీ జనరల్ మేనేజర్ కడప, శ్రీ కె ఎస్ భాష పర్యవేక్షక ఇంజనీర్ ఏపీ ట్రాన్స్కో కడప, శ్రీమతి శైలజ పర్యవేక్షణ ఇంజనీర్ ఏపీ ట్రాన్స్కో కడప, శ్రీ యల్ కృష్ణమనాయుడు పర్యవేక్షకు ఇంజనీర్ ఏపీ ట్రాన్స్కో, కడప, శ్రీ ఎల్ నరసింహ ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కడప, శ్రీ బి వెంకటసుబ్బయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ పులివెందుల, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.


# పట్టణంలో ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానికజార్జి క్లబ్ వద్దనున్న ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం వద్ద మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. డైట్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అబ్దుల్ కలాం విగ్రహానికి పూజలు చేసి పూలమాల వేసి నివాళు లర్పించారు. సంస్థ వ్యవస్థాపకులుఆళ్ళ ప్రవీణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అమ్ములోజు శ్రీను, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బొట్టా చిన్ని యాదవ్,డీవీఎన్ కాలేజ్ పిన్సిపల్ కోరిబిల్లి రమేష్ ,కొణతాల రాజు,పెంటకోట కిశోర్, ఆళ్ళ సతీష్,జొరిగల శ్రీను, ఎమ్. అప్పారావు,దాడి ఈశ్వరరావు,కోరిబిల్లి పరి,జొకుల సురేష్ , ఆడారి బుచ్చిరాము, వాసుపల్లి తాతయ్యలు,దొడ్డి రమణ ,బండి అప్పారావు,మళ్ళ రవి ,వియ్యపు శ్రీను యాదవ్, రేబాక ఇంద్రకుమార్ , గోపీ ,నమ్మి భరత్ యాదవ్ ,ఈశ్వర్ యాదవ్,డి. వి .ఎన్. కాలేజ్ విద్యార్థులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు,.

**డైట్ కళాశాలలో....** స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను కళాశాల అధ్యాపకులు విద్యార్థులు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైకుంఠరావు అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహం అబ్దుల్ కలాం జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ తమ ప్రసంగంలో అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు . డీఎల్సీసీ కన్వీనర్ మైత్రి విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తక రచయితకు ఘన సన్మానం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తాటితూరు పాఠశాలల్లో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న టీఎస్ వి ప్రసాదరావు ఎనిమిదో తరగతి హింది పాఠ్య పుస్తకంలో విశాఖ జిల్లా నుండి భాగస్వామ్యం వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ మాస్టారు ను ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సమావేశం ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డొకర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రసాద్ మాస్టారు జాతీయ భాష అయిన హిందీని అతి సులభంగా నేర్పడానికి వివిధ రకాలుగా కృషి చేస్తుంటారని దానిలో భాగంగా దక్షిణ భారత్ హిందీ ప్రచార సభచే నిర్వహించే పరీక్షలకు తర్ఫీదు ఇవ్వడం, యూట్యూబ్ ఛానల్ ను నెలకొల్పి వేల మందికి హిందీ భాష శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గత 15 సంవత్సరాలుగా పండిత పరిషత్ కు ప్రధాన కార్యదర్శిగా ఉంటూ హిందీ భాషకు, హిందీ పండితులకు, చేస్తున్న సేవను ఆయన అభినందించారు. మాష్టారు వచ్చిన తర్వాత తాటితూరు పాఠశాలలోని విద్యార్థులు హిందీ భాష పట్ల మక్కువ చూపిస్తున్నారని చెప్పారు. సన్మాన గ్రహీత టి.ఎస్.వి.ప్రసాదరావు మాట్లాడుతూ ఎనిమిదో తరగతి పాఠ్యపుస్తక రచనలో విశాఖ జిల్లా నుండి తాను ఒక్కడికే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని, దీని కారకులైన అధికారులకు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తాటితూరు సర్పంచ్ శిరిగిడి సంతోషి, పాఠశాల చైర్మన్ సరగడ రవి, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని మాస్టారు ను అభినందించారు. గ్రామ నాయకులు ఈశ్వరరావు, దుంపల ప్రభాకర్, ఎంపీటీసీ ఆదిలక్ష్మి, శ్యామ్, ఉండబాట్ల చిన్నారావు, దుంపల నాగమణి, టీచర్స్ అప్పలరాజు, గోపాలరావు అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి.ఏ సత్యనారాయణ, జె. అప్పలనాయుడు, మురళీధర్ కిషోర్, గణేష్, వి. శ్రీనివాసరావు, ప్రభావతి, సునీత, విజయ్ కుమారి, కామేశ్వరి, పీఎస్ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొని మాస్టారు ని అభినందిండం జరిగింది.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థితో వైసీపీ ఎంపీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైఎస్ఆర్సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి విజయసాయి రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులను ఉపరాష్ట్రపతి అభ్యర్థి జగ్దీప్ ధన్కర్ కి పరిచయం చేశారు. ఈ కార్యక్రమం లో సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ శ్రీమతి సత్యవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన "ఉజ్వల భారత్ - ఉజ్వల భవిష్యత్ " విద్యుత్ మహోత్సవాలు

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** 75 సంవత్సరాల భారత స్వాతంత్ర్య ఉత్సవాల్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా "ఉజ్వల భారత్ - ఉజ్వల భవిష్యత్" విద్యుత్ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల ఐటీడీఏ గిరిమిత్ర భవనంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ మహోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్ నినాదంతో దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ ప్రగతిపై మహోత్సవాలు నిర్వహిస్తున్నారు అని ఇందులో భాగంగా రాబోయే 25 ఏళ్ల కాలంలో దేశ విద్యుత్ రంగ ముఖచిత్రం ఏవిధంగా వుంటుందో తెలిపేలా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే అధికారులు, ప్రజా



ప్రతినిధులతో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి సభను ఉద్దేశించి మాటలాడిన అనంతరం విద్యుత్ శాఖ అధికారులు, ఎన్టిపిసి విద్యుత్ సమస్త ప్రతినిధులు కార్యక్రమం విశేషాన్ని తెలియచేయడం జరిగినది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా గత 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో విద్యుత్ శాఖ సాధించిన ప్రగతిలో పాటు వచ్చే 25 ఏళ్ల కాలంలో ఏవిధంగా ప్రగతి ఉండబోతుందో అన్న ఈ కార్యక్రమం వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ వినియోగ దారులకు, ప్రజలకు తెలియచేయడం జరుగుతుంది అని తెలిపారు. అలానే భవిష్యత్ కాలంలో విద్యుత్ సమస్థ ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడంతో పాటు ప్రజలకు జవాబు దారీతనంతో ఉండాలి అని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమం యొక్క విశేషాన్ని తెలియచేయడంతో పాటు విద్యుత్ వినియోగదారులను సోలార్ పవర్ సిస్టమ్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి దారులుగా మార్చే ప్రయత్నం చేయాలి అని ప్రభుత్వానికి విద్యుత్ నీ సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైసీపీ సీనియర్ నాయకులు ప్రముఖ వైద్యులు డా, డి రామ్మోహన్ రావు, విద్యుత్ శాఖ అధికారుల, సిబ్బంది, వినియోగ దారులు, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మావతి నర్సింగ్ హోమ్ సమీపంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీమంత్రి ,విశాఖ జిల్లా అధ్యక్షులు భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు చొరవతో పద్మావతి నర్సింగ్ హోమ్ దగ్గిర నూతనంగా వేసిన రోడ్లు, విద్యుత్ స్తంభాలకు లైట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని స్థానిక ప్రజలు 2వ వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డికి తెలియజేయగా ఈ విషయంపై భీమిలి నియోజకవర్గ ఇంచార్జి ముత్తంశెట్టి మహేష్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సదరు అధికారులతో మాట్లాడి వెంటనే వీధి లైట్లు వేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. బుధవారం ఖాళీగా ఉన్న స్తంభాలుకు లైట్లు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు భీమిలి శాసన సభ్యులు అవంతి శ్రీనివాస్ రావుకి ,నియోజకవర్గ ఇంఛార్జి మహేష్ కి,వార్డు ఇంఛార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి ,వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, బి సి సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచుబోయిన వెంకట్రావు ,సత్యనారాయణ స్వామి అలయ చైర్మన్ సరగడ నాగిరెడ్డి , సీనియర్ నాయకులు నాగోతి రాము ,తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అమ్మా. పింఛను కానుక అందుతుందా , రైతు భరోసా అందుతుందా, అమ్మ ఒడి తీసుకుంటున్నారా, ఇవన్నీ ఎవరు ఇస్తున్నారు. జగన్ ఇస్తున్నారు బాబు అంటూ గ్రామస్తులు ఇలా ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు కోటపాడు మండలంలో బుధవారం గడప గడపకు వెళ్తూ ప్రజలతో మమేకమయ్యారు. అంగన్వాడీ కేంద్రం పిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారికి పుస్తకాలను పంపిణీ చేసారు , ఇంటి కులాయను పరిశీలించారు, కాలనీ లో ఉన్న చేతి పంపు నీరు తాగి సేద తీరారు , గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం చేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గ్రామంలోని డ్రైనేజీ సీసీ రోడ్ల నిర్మాణాన్ని మరింత మెరుగు పరచడం కోసం అధికారులను ఆదేశించారు. మాడుగుల నియోజకవర్గం కే.కోటపాడు మండలం వారాడ పంచాయతీ శివారు చిరికి వానిపాలెం, యడ్లవానిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ముత్యాలనాయుడు వారి సమస్యలు వింటూ అధికారులతో మాట్లాడుతూ..సమస్యలు పరిష్కరిస్తూ.. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ ల పనితీరు గురించి ఆరా తీశారు..

ఈ కార్యక్రమంలో కే. కోటపాడు జెడ్పీటీసీ ఈర్లే అనూరాధ గారు, కే. కోటపాడు ఎంపిపీ రెడ్డి మోహన్, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రామకృష్ణ మిషన్ ఆశ్రమం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమ వివరాలతో కూడిన పోస్టర్‌ను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత తన కార్యాలయంలో ఆవిష్కరించారు. 'స్వామి వివేకానంద- లవ్ ఇండియా సర్వ్ ఇండియా' అంశంపై విద్యార్థులకు ఆంగ్ల, తెలుగు భాషల్లో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు. వెయ్యి పదాలకు మించకుండా వ్యాసాలను ఆగష్టు 15వ తేదీలోగా పంపాలి. విజేతలుగా నిలచిన విద్యార్థులకు రూ 2 నుంచి 10 వేల వరకు బహుమతులు అందిస్తారు. విజేతలకు సెప్టెంబరు 11వ తేదీన ఆశ్రమంలో నిర్వహించే యూత్ కన్వెన్షన్‌లో బహుమతుల ప్రధానోత్సవం చేస్తారు. పూర్తి సమాచారం కోసం విద్యార్థులు 93978 54867 నంబరులో సంప్రదించాలి. విద్యార్థులు వ్యాసంతో పాటు తమ పేరు, వయస్సు, తరగతి, కళాశాల, పాఠశాల పేరు తదితర వివరాలు రాయాలని సూచించారు.

కార్యక్రమంలో స్టాటస్టిక్స్ విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి, ఆచార్య ఎన్.రమణయ్య రామకృష్ణ మిషన్ ప్రతినిధులు వీరాస్వామి, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నెలకొల్పని యూనిట్ ల సబ్బిడీ మొత్తాలను ప్రభుత్వ ఖాతాలకు వెనక్క కట్టండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నెలకొల్పని యూనిట్ ల సబ్బిడీ మొత్తాలను ప్రభుత్వ ఖాతాలకు వెనక్క కట్టించాలని బ్యాంకులలకు జాయింట్ కలక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ ఆదేశించారు. బుధవారం ఉదయం జాయింట్ కలక్టర్ తన ఛాంబర్ లో వివిద కార్పోరేషన్ల డైరక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2019వ సంవత్సరం వరకు వివిద సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలకు సంబందించి యూనిట్ లు నెలకొల్పక పోవడంతో సబ్బిడీ చెల్లించినట్లైతే ఆ మొత్తాలను తిరిగి వెనక్కు చెల్లించాలని జాయింట్ కలక్టర్ కె.యస్ విశ్వనాధన్ ఆదేశించారు. జిల్లాలో బి.సి. కార్పోరేషన్, ఎస్సి కార్పోరేషన్ ద్వారా లబ్ధిదార్లు యూనిట్లు గ్రౌండు చేసినట్లయితే ఆ తేదీని వెబ్ సైట్ లో నమోదు చెయ్యాలని, గ్రౌండు చేయకపోతే చూచించిన ఖాతాకు నగదు వెనక్క పంపాలని ఆదేశించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న అన్ని బ్యాంక్ బ్రాంచ్‌లకూ యూజర్ ఐడీ పాస్‌వర్డ్లు పంపించామని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. పర్యవేక్షణకు గాను 5 బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతిరోజూ సమీక్షిస్తామని తెలియజేశారు.

ఈ సమావేశంలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డివి. రమణ మూర్తి, బి.సి.కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి. కే. శ్రీదేవి, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్. భాస్కర రావు మరియు ఎల్‌డిఎం వి.యస్. శర్మ పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ టాయ్ పార్కు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం స్కీమ్ ఆఫ్ ఫండ్ మరియు మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎం ఎస్ ఇ సి డిపి)కింద 114 క్లస్టర్‌లను గుర్తించిందనీ మరియు సాంప్రదాయ , మొత్తం స్వరసప్తకంతో కూడిన ఇంటిగ్రేటెడ్ టాయ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిందనీ అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి పార్లమెంట్ జీరో అవర్ లో మాట్లాడుతూ తెలిపారు. ఆమె మాట్లాడుతూ దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లకు ఎలక్ట్రానిక్ మరియు ఖరీదైన బొమ్మలు కు దోహద పడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టాయ్స్ సెక్టార్‌ను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. భారతీయ టాయ్‌ల పరిశ్రమ 0.5% ప్రపంచ మార్కెట్ వాటాతో %వి%1.5 బిలియన్లుగా అంచనా వేయబడిందన్నారు. ఆగష్టు 2020 మన్ కీ బాత్ లో దేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో, భారతదేశాన్ని గ్లోబల్ టాయ్ హబ్‌గా స్థాపించాలనే తన కోరికను ప్రధాని నరేంద్ర మోడీ వ్యక్తం చేశారనీ గుర్తు చేశారు.. భారతదేశ ప్రభుత్వం తర్వాత 2020లో దేశ వ్యాప్తంగా బొమ్మల ఉత్పత్తి క్లస్టర్‌లను ఏర్పాటు చేయడం, తయారీ మరియు ఎగుమతులను ప్రోత్సహించే పథకాలను ప్రారంభించడం మరియు బొమ్మల పరిశోధన మరియు అభివృద్ధిని బలోపేతం చేయడం మరియు అంకితమైన సెజ్‌లలో బొమ్మల క్లస్టర్‌లను నిర్మించడం ద్వారా స్థానిక తయారీని పెంచడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందనీ తెలిపారు.

## 35 ఎకరాల గంజాయి ధ్వంసం



**పాడేరు/చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** గతేడాది గొండుపాకలు పంచాయతీ గాదిగొయ్యే గ్రామస్థులు గంజాయి సాగు చేశారు. చింతపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మహిళా పోలీసులు కౌన్సెలింగ్ మేరకు గ్రామస్తులు స్వయంగా వారి 35 ఏకార్ల గంజాయి పంటను ధ్వంసం చేశారు. ఈరోజు గాదేగొయ్య గ్రామస్తులకు ప్రభుత్వ నుండీ సబ్సిడీ తో ఓచే కందులు రెడ్ రాజ్మా ను మహిళా పోలీసులు మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ సమక్షంలో పంపిణీ చేసారు. ఇదొక్కటే కాకుండా గ్రామస్తులకు అవసరమైన విత్తనాలు, నారు సరఫరా చేస్తామని పోలీసు, వ్యవసాయ సహాయకులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తాము ఎప్పుడూ గంజాయి సాగుకు వెళ్లబోమని పోలీసులకు హామీ ఇచ్చారు. ఎస్పీ సతీష్ కుమార్ అల్లూరి సీతా రామరాజు జిల్లా గారి సంకల్పం గంజయి రహిత జిల్లా గా మారుతోంది అని దీని ద్వారా మనకు తెలుస్తుంది.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.